నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 1 జూలై 2025 13 పేజీలు


## యాదవ సోదరులకు అండగా
# కాంగ్రెస్ ప్రభుత్వం

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- మరణించిన గొర్రెలకు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ
- మండలంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు

**సూర్య ధర్మారం**

యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన నడుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.సోమవారం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన (మిగతా 2లో)





## యథేచ్ఛగా ఇసుక
# అక్రమ రవాణా

- గ్రామాల్లో వ్యక్తిగత వివాదాలు
- ప్రజల ప్రాణాలు అరచేతిలో
- పట్టించుకోని రెవెన్యూ, పోలీసు అధికారులు

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక (మిగతా 2లో)




# అందరికీ పీఎం బీమా చేయించాలి

- సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాలి
- మహిళా సంఘాల సభ్యులను ఓపెన్ స్కూల్‌లో చేర్పించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పీఎంజెజెబివై, ఎస్.బి.వై, ఏ.పీ.వై వంటి బ్యాంకు ఖాతాదారుల బీమా పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అందరికీ బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను, జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉన్న పీఎం బీమా యోజన పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. 17 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హత ఉన్న ఈ ప్రీమియం వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబ (మిగతా 2లో)






## మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల
# సమస్యల పరిష్కారానికి కృషి

- గ్రామాల్లో ప్రత్యేక శిబిరం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తాము
- బోయినపల్లి మండల నిర్వాసితులతో నిర్వహించిన సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మిడ్ మానేర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. మిడ్ మానేర్ ప్రాజెక్ట్ బోయినపల్లి మండలంలోని ముంపు గ్రామాలు కొదురుపాక, వరద వెల్లి, నీలోజిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇండ్లకు పరిహారం, 18 ఏండ్లు నిండిన (మిగతా 2లో)

# వైద్యం వికటించి వ్యక్తి మృతి

- ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జంబిగద్దె సమీపంలో గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ధర్మపురి హనుమాన్ వాడకు చెందిన బత్తిని నర్సయ్య (42) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కిడ్నీ సంబంధిత వ్యాదితో బాధపడుతున్న నర్సయ్యను జగిత్యాలలోని ఓ న్యూరో ఫిజీషియన్‌కు చూపించగా ఆయన సూచన మేరకు జంబిగద్దె సమీపంలో (మిగతా 2లో)



# అందరికీ పీఎం బీమా చేయించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో బ్యాంకర్ల సహకారంతో ఇంటర్ విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. వారందరూ పీఎం జేజేబివై బీమా చేసేలా చూడాలన్నారు. ప్రధానమంత్రి సూరజ్ ఘర్ ముక్త్ బిజిలీ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రెవెన్యూ గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్ గా ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఎంపికైన గ్రామానికి కోటి రూపాయల నిధులు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఐదువేలకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో ప్రతి ఇంటికీ, ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి సోలార్ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలందరూ పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు ఎంపీడీవోలు, ఎంపీఓలు ప్రత్యేక చొరవ తీసుకొని వీలైనంత ఎక్కువ మందిని ఓపెన్ స్కూల్లో చేర్పించాలని అన్నారు. అదేవిధంగా ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల్లో తప్పనిసరిగా ఈ కమిటీలను ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి అర్జీదారులందరికీ నోటీసులు జారీ చేసి పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడీని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

**(మొదటి పేజీ తరువాయి)**

వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అక్రమ ఇసుక రవాణా ఇటీవల తరచూగా వ్యక్తిగత వివాదాలకు దారితీస్తుంది. మండలంలోని వాల్గొండాలో వ్యవసాయ భూమిలోకి వెళ్లే దారిలో గుంతలు ఏర్పడి రైతుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఓ వివాదం అయితే పాతదామరాజ్ పల్లి గోదావరిలో కూలీలు ఇసుక నింపుతున్న క్రమంలో ఒకరికొకరికి మరో వివాదం చెలరేగింది. ఒకరిపై ఒకరు దాడిచేసుకోవడంతో గోదావరిలో గొడవ ఒడ్డుకెక్కి ఘర్షణ జరిగినట్లు సమాచారం. ఇది కాస్త వ్యక్తిగత వివాదానికి దారితీసింది. ఇది ఇలా వుంటే.. అనుమతులు లేని ఇసుక కావడంతో ట్రాక్టర్లకు బ్రేకులే లేనట్లు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ జనాల మీదకు దూసుకొస్తున్నాయి. మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో ఇటీవల రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్ కార్ ని ఢీ కొట్టిన ఘటన గోదావరి పరివాహక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. పట్టపగలే అతివేగంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని భయాందోళనకు గురవుతున్నారు. ఈ తంతు అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ ఎవరు ఫిర్యాదు చేయలేరని చర్యలు తీసుకోలేదన్నట్లు సంబంధిత అధికారులు తెలపడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీంతో ఇసుక దందాకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజలు బాహటంగానే చర్చించుకుంటున్నారు. జిల్లా అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా పై చర్యలు తీసుకోవాలని పదే పదే ఆదేశించినప్పటికి మండల రెవెన్యూ, పోలీసు అధికారులు పెడచెవిన పెడుతున్నారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని గోదావరి పరివాహక రైతులు, ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిస్తారా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తారో వేచిచూడాలి.

## జూలై 1 నుంచి 5 వరకు పీఎం ధర్తీ ఆబా జన్

# జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన సదస్సులు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



జూలై 1 నుంచి 5 వరకు పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం క్రింద సిరిసిల్ల జిల్లాలో వీర్నపల్లి మండలములో మద్దిమల్ల గర్జనపల్లి గ్రామాలు , రుద్రంగి మండలములో మానాల గ్రామాన్ని ఎంపిక చేశామని అన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డు ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి. యం. కిసాన్, జన ధన అకౌంట్, జాబ్ కార్డ్, కులము సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ కవరేజ్ మొదలగు అర్హులకు అందించడం జరుగుతుందని అన్నారు.జూలై 1 నుంచి 5 వరకు గిరిజన ఆవాసాలలో జరిగే పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ అవగాహన సదస్సులను గిరిజన గ్రామాలైన వీర్నపల్లి మండలములోని మద్దిమల్ల తండా, సీతారామ నాయక్ తండ, జవహర్ లాల్ నాయక్ తండ, మరియు రుద్రంగి మండలములోని వీరుని తండ, అడ్డబోర్ తండా, దేగావాత్ తండా, గాయిదిగుట్ట తండ, రూప్లా నాయక్ తండా, సర్పంచ్ తండా, మానాల, బడి తండా, చింతామణి తండాలోని గిరిజన ప్రజలందరూ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# మైనర్లు లో వాహనాలు నడిపితే చర్యలు...

**- మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్.. - ఎస్సై రమాకాంత్**

**సూర్య, గంభీరావుపేట**



మైనర్లు వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామని, వారిని ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గంభీరావుపేట ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్లు నడిపిన వాహనాలకు జరిమానా విధించి, తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ ఐ రమాకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

**(మొదటి పేజీ తరువాయి)**

యువతకు పరిహారం రాలేదని, కమ్యూనిటీ హాళ్లు, ఆలయాలు, ఆర్టీసీ బస్ షెల్టర్, స్కూల్ బిల్డింగ్ పరిహారం రాలేదని ఇతర సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. మానవతా దృక్పథంతో అందరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ పరిహారం, మిగితా బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. దరఖాస్తులపై మరోసారి అధికారులతో సర్వే చేయిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

**-గ్రామాల్లో ప్రత్యేక శిబిరం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తాము.**

కొదురుపాకలో బుధవారం, వరద వెల్లిలో గురువారం, నీలోజిపల్లిలో శుక్రవారం రెవెన్యూ అధికారులు ప్రత్యేక శిబిరం ద్వారా సమావేశాలు నిర్వహించి, నిర్వాసితుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆయా గ్రామాల నిర్వాసితులు తమ సమస్యల పై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో ఎస్డీసీ రాధాబాయ్, బోయినపల్లి తహసిల్దార్ నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సోదరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**

గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో యాదవ సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మరణించిన మేకలు గొర్రెలకు నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున 8 లక్షల 70 వేల రూపాయల పరిహారం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు విపత్కర సమయంలో ఆదుకునేందుకు పరిహారం త్వరగా మంజూరు చేసిన కలెక్టర్ కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. యాదవ కుర్మా గౌడ మున్నూరు కాపు సోదరులకు కమ్యూనిటీ భోనాల నిర్మాణానికి అవసరమైన నిధులను నియోజకవర్గ నిధుల నుంచి కేటాయిస్తామని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## వైద్యం వికటించి వ్యక్తి మృతి

**(మొదటి పేజీ తరువాయి)**

గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అడ్మిట్ అయిన కొన్ని గంటలకే నర్సయ్య మృతి చెందాడు. కాగా ఆసుపత్రి సిబ్బంది వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహించడంతోనే నర్సయ్య మృతి చెందాడని ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట మృతుని బంధువులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని ఆసుపత్రి నుండి తీసుకువెళ్ళేది లేదని తేల్చి చెప్పారు. సమాచారం అందుకున్న పట్టణ సిఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని బంధువులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు

## సెల్ ఫోన్ టవర్ ఎక్కి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**సూర్య, ధర్మపురి:**



సెల్ ఫోన్ టవర్ ఎక్కి వ్యక్తి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన ధర్మపురిలో చోటుచేసుకుంది. ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గడిపెల్లి గోపి (42) తన భార్యతో కుటుంబ విషయంలో గొడవపడి ధర్మపురి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య యత్నం చేసుకోగా సమాచారం అందుకున్న ధర్మపురి సీఐ ఎ.రాంనర్సింహ రెడ్డి వెంటనే స్పందించి, హుటాహుటిన పోలీస్ సిబ్బంది యుక్తంగా అక్కడకు వెళ్లి, ఫైర్ ఇంజన్ పిలిపించి, ఫైర్ ఇంజన్ లో వున్న వైర్లెస్ మైక్ తో తన కూతురు, భార్యతో అతనితో మాట్లాడించి, సిఐ అతనికి నచ్చచెప్పగా ఎట్టకేలకు టవర్ పైనుంచి కిందికి వచ్చాడు. వెంటనే అతన్ని పోలీస్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన సీఐని, పోలీస్ సిబ్బందిని, ఫైర్ సిబ్బందిని ధర్మపురి పట్టణవాసులు అభినందించారు.

# అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి

## - ప్రజావాణిలో 157 దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి,వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 45, హౌసింగ్ శాఖకు 33, డీఆర్డీఓకు 15, జిల్లా విద్యాధికారి 11, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 10,



స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 8, జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా పౌర సరఫరాల అధికారికి మూడు చొప్పున, ఫిషరీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఈఈ నీటి పారుదల శాఖ, ఈఓ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎల్ డీ ఎం, ఈఈ పీఆర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ హ్యాండ్ లూమ్స్, మైనార్టీ, ఆర్ టీ సీ, జడ్పీ సీఈవో, ,సెస్, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్పీ ఆఫీస్ కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్న నలుగురిపై పిడి యాక్ట్

**సూర్య, వేములవాడ**

గంజాయి, హత్యాయత్నం, హత్య కేసులలో నిందితులుగా ఉండి ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్న బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్, నేదూరి రాజేష్ లపై పిడి యాక్ట్ అమలు చేసినట్లు ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు.

సోమవారం రోజున వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చర్లపల్లి జైలుకి తరలించినట్లు జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ పట్టణానికి చెందిన బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్,నేదూరి రాజేష్ అనే నాలుగు వ్యక్తులు గతంలో గంజాయి కేసులలో, హత్యాయత్నం కేసులలో,హత్య కేసులలో నిందుతులుగా ఉండి శిక్షలు అనుభవించినప్పటి కి, వారి ప్రవర్తనలో




ఎలాంటి మార్పు రానప్పటికి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పై నాలుగురు నిందితులు వ్యవహరిస్తున్నందున నిందుతులపై జిల్లా కలెక్టర్ పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్,నేదూరి రాజేష్ లకు పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి, సోమవారం రోజున నిందుతులని చర్లపల్లి జైలు కు తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నెరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసులల్లో నిందుతులగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఉద్యోగ జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి పదవీ విరమణ తప్పనిసరి అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రొడ్డ కుమారస్వామి సేవలు మరువలేనివని కొనియాడారు.



నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యకుడు, జమేదార్ రొడ్డ కుమారస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీ కృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని సోమవా రం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సన్మానిం చారు.రొడ్డ కుమా రస్వామి రెవెన్యూ శాఖలో దాదాపు 32 ఏండ్లు సేవలు అందిం చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఫిబ్రవరి 2021 బదిలీపై వచ్చి, జమేదార్ గా సేవలు అందిస్తున్నారు. అనంతరం వారిని మెమెంటో , శాలువాలతో సన్మానించి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి డిఆర్డిఓ శేషాద్రి ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా బోయినపల్లి లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య బోయినపల్లి**

డాక్టర్స్ డే సందర్భంగా బోయినపల్లి లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఎఫ్ ఓ జి ఎస్ ఐ కరీంనగర్ మరియు ఐఎంఏ సిరిసిల్ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలోని చెన్నాడీ రాధమ్మ ఫంక్షన్ హాల్ లో చేపట్టబోయే ఉచిత వైద్య శిబిరంలో ఫిజిషియన్స్, గైనకాలజిస్టులు ,పిల్లల వైద్యులు ,చెవి ముక్కు గొంతు వైద్యులు, కంటి వైద్యులు ,పంటివైద్యులు పాల్గొని పరీక్షలు చేస్తారని తెలిపారు .ఇట్టి వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ కోరారు.

# జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

## -టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే హెచ్ 143 ) రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా కోరారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు,అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేద,మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీ, నోట్ బుక్స్ ఉచితంగా జర్నలిస్టుల పిల్లలకు కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల వారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి ఆ విధంగా కాకుండా ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందిం చారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామాల గట్టు సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నరసయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, రాజశేఖర్,సాగర్, షేక్ రియాజ్, విష్ణు గంగాధర్, దుబ్బాక రాజు, మదు సాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు, అజారొద్దీన్ పాల్గొన్నారు.

# చిర్లవంచ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దె భూమి పూజ

**సూర్య,వేములవాడ**



వేములవాడ మండ లం చీర్లవంచ గ్రామ ంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం పురస్కరి ంచుకొని గద్దెనిర్మానం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి పుట్ట రవి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆనర్ ప్రభా కర్, ఎంఎస్పి అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు మంగళ చంద్రమౌళి, వేములవాడ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్, కుల సంఘం అధ్యక్షులు మానువాడ అంజయ్య, రవి బాబు, రమేష్, నరసయ్య, కుల బాంధవులు పాల్గొన్నారు. జులై 7 తారీఖున జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని, 30 సంవత్సరాల ఎమ్మార్పీ ఎస్ పోరాటానికి సహకరించిన సమాజానికి అలాగే గ్రామంలో ఉన్నటు వంటి అన్ని కుల సంఘాల నాయకులను అన్ని పార్టీల నాయకులను, మహిళా సంఘాలను అందరినీ ఆహ్వానించి వారికి కృతజ్ఞతలు తెలుపవలసిందిగా పిలుపునిచ్చారు.

# యాదవుల ఆత్మగౌరవ సత్యాగ్రహ దీక్షకు తరలిన నాయకులు

**సూర్య గంభీరావుపేట**




హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో సోమవారం జరిగిన యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మగౌరవ సత్యాగ్రహ దీక్ష కు గంభీరావుపేట మండలయాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల యాదవ నాయకులు సోమవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం పోస్టులు భర్తీ చేయాలని, రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని, యాదవ కార్పొరేషన్ కు పదివేల కోట్లు కేటాయించాలని, స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు జీవో జారీ చేయాలని, నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్, నాయకులు పెద్దవేని వెంకట్ యాదవ్, ముచ్చర్ల మల్లేశం యాదవ్, తొట్ల మలేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# మా పట్టాలు మాకు ఇవ్వాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మా పట్టాలు మాకు ఇవ్వాలని తొమ్మిదవ ప్యాకేజీ వీర్నపల్లి బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎన్నిసార్లు మొర పెట్టుకున్న అధికారుల నుండి ఎలాంటి స్పందన రావడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చౌరస్తాలో వీర్నపల్లి మండలానికి చెందిన 9వ ప్యాకేజీ బాధిత రైతులు ధర్నా నిర్వహించారు. గొలుసు కట్టు చెరువులు నింపడానికి వేసిన పైపులైన్ల కోసం తాము భూములను కోల్పోయామని,కోల్పోయిన భూమికి ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిందని తెలిపారు.అయితే కోల్పోగా మిగిలిన తమ భూమిని కూడా అధికారులు రికార్డుల నుండి తొలగించారని వారు ఆరోపించారు.తమకు రావలసిన రైతుబంధు రావడంలేదని,బ్యాంకులలో వ్యవసాయ రుణాలు కూడా రెన్యువల్ కావడం లేదని రైతులు వాపోయారు.ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, అందుకే చలో కలెక్టరేట్ లో భాగంగా కలెక్టరేట్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్నా మని వారు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరిం చాలని లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని వీర్నపల్లి మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్ హెచ్చరించారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 1 జూలై 2025



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామ ప్రజలు

**-వంతెన నిర్మాణం కు నిధుల మంజూరు పట్ల హర్షం**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం రూ.17 కోట్ల 50 లక్షల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే విధంగా కృషి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే కు ఇరు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన అతి ముఖ్యమైనదనీ, బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన కోసం ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రులను కలవడం జరిగిందన్నారు.ఇట్టి వంతెన నిర్మాణం కు గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేయటం జరిగిందని,70 కోట్ల తో బోర్నపల్లి బెల్లాల వంతెన నిర్మాణం,4 కోట్ల తో జగన్నాద్ పూర్ లో చెక్ డ్యాం నిర్మాణం తో 1000 ఎకరాలు పంట సాగు జరుగుతుందని,జగన్నాథ్ పూర్ లో పాఠశాల అభివృద్ధి కి పూర్తిగా కృషి చేస్తానని ఆయన అన్నారు. 275 ఆర్టికల్ భాగంగా గిరిజన ఆదివాసి లకు నిధులు మంజూరు కోసం కృషి చేస్తున్నానని,జగన్నాథ్ పూర్ గ్రామంలో అసైన్డ్ ల్యాండ్ కు పట్టాల విషయంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోల శ్రీనివాస్, పాదం రాజు,బీర్సా,కవిత, శ్రీనివాస్, గంగా రామ్, శంకర్,తులసి,అనిల్, మహేదు, నారాయణ ,మండల నాయకులు రవీందర్రావు, కాటిపల్లి గంగారెడ్డి,ఏనుగు మల్లారెడ్డి ,మర్రిపల్లి శ్రీనివాస్, గన్నేరాజిరెడ్డి, అనుపురం శ్రీనివాస్, చంద్ర శేఖర్, పాల్గొన్నారు

## బాధితుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



అనేక రకాల సమస్యలతో పోలీసు లను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసు కున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైన ంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండిం గులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదు ను ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

## రెండు మండలాలలో పౌరహక్కుల దినోత్సవం

**సూర్య మేడిపల్లి/ భీమారం**



మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామం లో భీమారం మండలంలోని రాగోజీపేట గ్రామంలో సోమవారం రోజు పౌరహక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషికి రాజ్యాంగంలో హక్కులను పొందుపరి చారని అన్నారు. ప్రతి మనిషి స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించబడిందని మనిషి మనిషిని ద్వేషించుకోకూడదని హితోపలికారు. ఒక మనిషిని రాజ్యా ంగం ప్రకారం బానిసలుగా చేసి వాడుకుంటే నేరంగా పరిగణించబడుతుం దని అన్నారు. ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ పథకా ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల తహసిల్దార్ మునీందర్, స్పెషలాఫీసర్ ఆనంద్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఇలియాజ్, గిరిధవార్లు రాజారాం కిరణ్ కుమార్ లు, రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, పూర్ణిమ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన డిఆర్డిఏ కార్యాలయ ఎపిఓ కు ఘనంగా వీడ్కోలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా గ్రామీణభివృద్ధి జిల్లా కార్యాలయం లో ఎపిఓ బాధ్యతలు నిర్వహించి సోమవారం పదవీ విరామణ పొందిన బాలయ్య కి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఆదికారి రఘువరణ్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డి ఆర్డి ఓ రఘువరన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన జీవితంలో తప్పనిసరిగా విరమణ అనేది తప్పనిసరి అని, బాలయ్య తన విధి నిర్వహణ చక్కగా నిర్వహించినారని, ఇక తన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. తర్వాత బాలయ్య దంపతులను సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్నేహితులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సెర్ప్ ఎపిడీ సునీత, జిల్లా డి ఆర్ డి ఏ, సెర్ప్, ఈజీయస్ అధికారులు, సిబ్బంది, కరీంనగర్, సిరిసిల్లా కి చెందిన సహా ఉద్యోగులు, జిల్లా ఎపియం ల యూనియన్ అధ్యక్షులు కోల. చక్రవర్తి, సి. సి. ల యూనియన్ అధ్యక్షులు మెట్టు. దాస్, యం. ఎస్. సి. సి ల జిల్లా అధ్యక్షురాలు బాలే. మరియా, పలువురు డి.పి.యం. లు.ఎపియం లు, సి. సి. లు, సెర్ప్, ఈజీయస్ సిబ్బంది, ఇతర శాఖ సిబ్బంది, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్

**సూర్య కోరుట్ల టౌన్.**



ప్రభుత్వం చేపట్టి న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగం గా సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. ఒకసారి వాడి పారవేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించొద్దని ప్రజలకు సూచిం చారు. వానకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపా రు.కాలువల్లో పేరుకుపోయిన చెత్త,వ్యర్థాలను జేసీబీతో తొలగించి కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్లపొదలు,పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించా రు.రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చుడం జరిగింది. పట్టణంలోని పలు దుకాణా లను తనిఖీ చేసి అందులో పరిశుభ్రత పాటించని హెూటల్స్ కి జరిమానా విధించడం జరిగింది. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడొద్దని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,జవాన్లు మరియు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## రైతు వేదిక కొరకు ప్రజావాణిలో ఫిర్యాదు


**సూర్య మేడిపల్లి /భీమారం**




మండలంలోని వెంకటరావుపేట్ గ్రామంలో ప్రభుత్వ నిర్మించిన రైతు వేదిక గత రెండు సంవత్సరాల క్రితం ఈదురు గాలులు, అధిక వర్షాల కారణంగా రైతు వేదిక యొక్క పైకప్పు రేకులు , గాలికి ఎగిరిపోయి ధ్వంసం కాగా టైల్స్ దర్వాజలు తలుపులు పూర్తిగా తుప్పు పట్టిపోయాయి అని వెంటనే జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ స్పందించి తగిన నిధులు కేటాయించి రైతు వేదికను రిపేర్ చేయించాలని కోరుతూ సోమవారం రోజు జిల్లా కేంద్రం ప్రజావాణిలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రెసిడెంట్ బంగారు దీపక్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

## అంబారీపేటలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**కథలాపూర్**



మండలంలోని అంబా రీపేట లో సోమవా రం ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కు లను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జవ్వాజి రవి ఆద్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.దవాఖాన లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిదికి ఆర్జీ పెట్టుకోగా. మంజూరైన చెక్కులను లబ్ధిదారులు అంబటి రాజవ్వ రూ: 50 వేలు,రాగుల నర్సయ్య రూ: 30 వేలు, షేర్ సాయబు రూ: 28 వేలు, వల్లెం అనిత రూ: 24 వేల చెక్కులను అందించారు .ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు చీటి జగన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల నవీన్, గౌరయ్య,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 37 పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి
## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య- సుల్తానాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో నిరు పేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. సోమవారం మండలం లోని ఐతరాజ్ పల్లి లో రూ.57 లక్షల నిధులతో, భూపతిపూర్ లో రూ.33 లక్షల నిధులతో,గొల్లపల్లిలో రూ.48 లక్షల నిధులతో, నారాయణరావుపల్లి లో రూ.15 లక్షల నిధులతో, సాంబయ్య పల్లి గ్రామంలో రూ.15లక్షల నిధులతో చేపట్టిన పలు సిసి



రోడ్లకు ఎమ్మెల్యే విజయ రమణా రావు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ ఉత్తర్వులను లబ్ధిదారులకు అందజేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీ



పీలు ఇతరత్రా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులుగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు చిలుక సతీష్, దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, సాయిరి మహేందర్ అమిరిశెట్టి రాజలింగం, కల్లేపల్లి జానీ, బండారి రమేష్, ఎంపీడీఓ దివ్య దర్శన్ రావు, హౌసింగ్ ఏఈ అంకుస్, తదితరులు పాల్గొన్నారు.

# అంతా అయోమయం... గందరగోళం...

## - డివిజన్‌ల పునర్విభజన తుది జాబితాలో వెల్లడించని ఇంటి నంబర్లు, కాలనీల పేర్లు
## - కోర్టును ఆశ్రయించేందుకు సన్నద్ధమవుతున్న పలువురు ఆశావాహులు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్‌ల పునర్విభజనకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన తుది జాబితా ఇక్కడి రాజకీయ వర్గాల్లో అయోమయానికి, గందరగోళానికి గురిచేస్తుంది. అయితే నగరంలో ఇటీవల విలీనమైన లింగాపూర్, వెంకట్రావుపల్లి, ఎల్కలపల్లి గేట్, అక్బర్ నగర్ గ్రామాలను కలిపి 60 వార్డులుగా విభజిస్తూ కేవలం హద్దులతో కూడిన తుది జాబితా విడుదలపై తాజా మాజీ కార్పొరేటర్లు, ఆశావాహులు ఇదేంది అంటూ ప్రశ్నిస్తున్నారు. డివిజన్‌ల సరిహద్దుల ముసాయి దాకు, తుదిజాబితాకు మధ్య భారీమార్పులు చోటు చేసుకున్నప్పటికీ తుది జాబితాలో అసలు ఇంటి నంబర్లు, కాలనీల పేర్లకు చోటివ్వాకపోవడం పట్ల పలువురు నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో డివిజన్‌కు కేటాయించిన హద్దుల్లో పొందుపర్చిన ఇంటి నంబర్లు, కాలనీల పేర్లను వెల్లడిస్తేనే 60 డివిజన్లపైన ఒక స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా



ఉండగా గతంలో ఇక్కడ ఉన్న 25వ డివిజన్ విషయానికి వస్తే ఆ డివిజన్‌ను మూడు ముక్కలు చేయడమే కాకుండా, ఒక్కో కాలనీనీ రెండుగా విభజించి రేపు భవిష్యత్తులో వారు ఏమైనా అభివృద్ధి కమిటీలు వేసుకుంటే వాటికి కూడా ఇబ్బంది కలిగే విధంగా డివిజన్లను విభజించారనే ఆరోపణలు వెలబడుతున్నాయి. శాస్త్రీయంగా డివిజన్ ల విభజన జరగలేదనే ఆరోపణలు బలంగా వెలువడుతున్న సమయంలో ఒక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు మావి 100 ఇండ్లకు పైగా గల్లంతు అయ్యాయి, ఏ అనకొండ మింగింది.. మొదట అనుకున్న ప్రకారం కాకుండా ఈ అడ్డగోలు మార్పులు ఎవరికోసం అంటూ సోషల్ మీడియా వేదికగా బహిరంగంగా ప్రశ్నించడం కనిపిస్తుంది. ఎలకలపల్లి గేట్, గౌతమి నగర్ ఏ విధంగా భౌగోళికంగా ఒక డివిజన్ చేస్తారంటూ బహిరంగంగా ఈ డివిజన్ ల పునర్విభజన ప్రస్తుతం రామగుండం నగరంలో హాట్ టాపిక్ గా మారింది. అధికారులు విడుదల చేసిన తుది జాబితాలో ఉత్తరం నుంచి తూర్పు, దక్షిణం, పడమర, తిరిగి ఉత్తరానికి హద్దులు ప్రకటించడంతో చాలామంది నగరవాసులు డివిజన్ల సరిహద్దులను, బౌండ్రీస్, డివిజన్లను అంచనా వేయలేకపోతున్నారు. డివిజన్ లో ఏ ఇంటి నంబర్ నుంచి ఏ ఇంటినంబర్ వరకు, ఏ కాలనీ అనేది ప్రకటిస్తేనే తుది జాబితాపై ఒక స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే తుది జాబితాలో పేర్కొన్న విధంగా వార్డులను యధావిధిగా గనుక ఉంచితే కుల ప్రాతిపదికన జరిగేటువంటి రిజర్వేషన్లు పూర్తిగా మారిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే పలువురు తాజా మాజీ కార్పొరేటర్లతో పాటు చాలా మంది ఆశవహులు హై కోర్టును ఆశ్రయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## విద్యార్థినికి నగదు పురస్కారం

**సూర్య జూలపల్లి**



గత విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో వడ్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివి 501/600 సాధించి గ్రామ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని అట్ల అక్షితను పాఠశాల పూర్వ విద్యార్థి, బిజెపి యువ నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్ సోమవారం పాఠశాలలో సన్మానించారు.తాను చదువుకున్న వడ్కాపూర్ ప్రభుత్వ పాఠశాలపై ఉన్న మమకారంతో విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తమ గ్రామానికి చెందిన విద్యార్థిని అక్షిత ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి రూ.5000/- నగదు పురస్కారం అందించి అలాగే పాఠశాల విద్యార్థులు శత శాతం ఫలితాలు సాధించడానికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు దూస రమేష్,ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి పాఠశాలపై అభిమానాన్ని చాటుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ నేడు ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులేనని ఇష్టపడి చదివితే కార్పొరేట్ స్కూల్ కంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉన్న త లక్ష్యంతో చదివి ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలి సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ప్రశంస పురస్కారం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తా గౌడ్ చేసిన ఉత్తమ సేవలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ప్రశంస పురస్కారం అందజేశారు. ఆదివారం రాత్రి మంచిర్యాలలోని వి స్క్వేర్ బాంకెట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దత్తాగౌడ్‌కు అరుదైన గౌరవం దక్కింది. 2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి గాను ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలనుండి 2258 మంది పేద ప్రజలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి కళ్ళలో వెలుగులు నింపారని, ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారని గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కొనియాడారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్‌కు మధుమేహం పరీక్షలు, మానవతావాది సేవలలో ఉత్తమ ప్రశంస పురస్కారం లభించింది. సేవా కార్యక్రమాల్లో సహకరించిన చల్మెడ ఆనందరావు ఆసుపత్రి నేత్రవైద్య విభాగాధిపతి డా.రఘు, చిదుర సురేష్, కట్కూరి సత్యనారాయణ, మదర్ ఖాన్, సయ్యద్ ఇలియాజ్, అబ్దుల్ వాసే, ఆకుల మల్లేష్, అయిలి మారుతి, ముబీన్, నిఖిల్, లావణ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గవర్నర్‌లు లయన్ సింహారాజు కోదండరాములు, మోర భద్రేశం పాల్గొన్నారు.

## కోతుల దాడిలో మొట్లపల్లి వాసికి గాయాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఇంటి వద్ద వ్యక్తిగత పనులు చేసుకుంటున్న వ్యక్తిపై కోతుల దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన మొట్లపల్లిలో చోటు చేసుకుంది. మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య అను వ్యక్తి తన ఇంటి వద్ద వ్యక్తిగత పనులు చేసుకుంటుండగా, ఒకేసారిగా కోతుల దండు అతనిపై దాడిచేసింది. దీంతో తీవ్ర గాయాల పాలైన సాంబయ్య ను స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించి వైద్యం కోసం మండలంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్దపెల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి చికిత్స కొనసాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే గ్రామంలో కోతుల సమస్య అధికంగా ఉందని, గతం లో కోతుల దాడిలో గాయపడిన వ్యక్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.గ్రామపంచాయతీ వారు కొన్ని కోతులను పట్టించి, బయటకు పంపిన, గ్రామంలోకి మళ్ళీ వచ్చాయని, అవి దండుగా ఏర్పడి దాడి చేస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని కోతుల బెడద నుండి కాపాడాలని మొట్లపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## బొక్కల వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ స్థలంను పరిశీలించిన ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు

**సూర్య మంథని**



మంథని బొక్కల వాగుపై హై లెవల్ నిర్మాణ పనుల స్థలాన్ని ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పరిశీలించారు. గత నెల 28న నిర్వహించిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో ఐటి, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణ బోయిన్ పేట-గంగాపురి వద్ద బొక్కల వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ స్థలం ను స్థానిక నాయకులతో పాటు ఇరిగేషన్ శాఖ ఇ.ఇ బలరామయ్య పరిశీలించారు.గతంలో ఈ బ్రిడ్జి బొక్కల వాగుపై కూచిరాజ్ పల్లి వద్ద ప్రతి పాదించారు. ఆర్.అండ్ బి శాఖ ఆధ్వర్యాన 9.6 కిలోమీటర్ల శ్రీపాద బైపాస్ ఫోర్లేన్ రహదారి 160 కోట్ల రూపాయలతో చేపడుతున్న కారణంగా, ఈ బ్రిడ్జి నిర్మాణ స్థలం స్థానికుల సూచన మేరకు మార్పు చేయాలని శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించిన తరుణంలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి, నిర్మాణం చేయనున్నట్లు ఇఇ బలరామయ్య తెలిపారు. ఎఇఇ నిఖిల్, అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచె,పోలు శివ,ఉప్పట్ల శ్రీనివాస్, నక్క శంకర్, యం.సురేందర్ రెడ్డి, గుండ రాజు, పర్శవేన మోహన్ పాల్గొన్నారు.

# వరాలు ఇచ్చే తల్లి వెల్లుల్ల ఎల్లమ్మ...

**- మంగళారం మా ఊరి ఎల్లమ్మ జాతర - ఇతర రాష్ట్రాల నుండి భక్తుల రాక..**

**- గ్రామాభివృద్ధి నుండి ఎండోమెంట్ పరిధికి..**

**సూర్య మెట్‌పల్లి**

గ్రామ దేవతలకు బోనాలు అంటే మన తెలంగాణలో ఆషాడ మాసం మొత్తం జోరుగా సాగుతాయి. ఆ ఒక్క నెల రోజులు మాత్రమే వేలాది భక్తులతో ఆలయాలు కీటకీటలాడుతాయ్.. మనం ఇప్పుడు చెప్పుకొనే గ్రామ దేవత పేరు వెల్లుల్ల ఎల్లమ్మ తల్లి.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలానికి కుతవేటు దూరం లో ఉండే ఎల్లమ్మ తల్లికి అమితామైన శక్తులు ఉన్నాయానే భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**- చరిత్ర..విశిష్టత..**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామ దేవతలకు చిన్న లేదా పెద్ద ఆలయాలు నిర్మించి ఉంటాయి. కానీ మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామాంలో ఊరి పొలిమేరలో రోడ్డు ఆనుకోని ఎల్లమ్మ తల్లి 300 సంవత్సరాల క్రితం చెట్టు కింద వెలసిందని గ్రామస్తులు చెబుతుంటారు. ఇక్కడ ఉండే అమ్మవారి విగ్రహం చెట్టు క్రింద పడుకొని విభిన్నంగా ఉంటుంది.చాల మంది గుడి కట్టించాలని అనుకున్నప్పటికి అమ్మ వారికి చెట్టు కిందే ఉండడం ఇష్టం వల్ల కట్టించలేకపోవడానికి గల కారణాన్ని చెబుతుంటారు. ఈ చెట్టుకు





సమీప దూరంలో పంట పొలాల్లో వ్యవసాయ బావి ఉండేది ఆ బావిలో భక్తులు స్నానం ఆచరిస్తే చర్మ వ్యాదులు దూరమవుతుండెవని భక్తులు చెబుతారు. వేలాది రూపాయలు ఖర్చు చేసిన నయం కానీ వ్యాధులు సైతం ఇక్కడ మొక్కులు చెల్లించుకుంటే నయం అవుతాయని భక్తుల ప్రగాడ విశ్వాసం.. ఇక్కడికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలు నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, హైదరాబాద్ ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చి భక్తులు అమ్మవారిని దర్శించుకొంటారు. అదేవిధంగా ఇక్కడకు వచ్చే భక్తులు ఎండు చేప లతో చేసిన బోనంతో కోళ్లు, మేకలను మరియు కల్లు సాకలతో మొక్కులు సమర్పించుకుంటారు. అనంతరం కుటుంబాలతో సామూహికంగా ఇక్కడే భోజనం చేస్తారు.

**- చిన్న చితక వ్యాపారులకు ఉపాధి..**

వేలాది భక్తులకు మొక్కుకు సంబందించిన కోళ్లు, ఎండు చాపలు, మసాలాలు, కూల్ డ్రింక్, కిరాణ వస్తువులు అమ్ముకునే వీధి వ్యాపారులు వందలాది మంది ఇక్కడ చిన్న, చితక వ్యాపారాలు నిర్వహిస్తూ ఉపాధి పొందుతుంటారు. చిన్న పిల్లలు ఆడుకొనే ఆట వస్తువుల అమ్మకపు దారులు సైతం ఉపాధి పొందుతూన్నారు. ఎల్లమ్మ పరిసరా ప్రాంతాంలోనే కాకుండా మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్డు పాత బస్టాండ్ ప్రాంతంలో సైతం ప్రతి మంగళవారం వీధి వ్యాపారాలు కొనసాగుతాయి.

**- గ్రామ అభివృద్ధి కమిటీ నుండి ఎండోమెంట్ పరిధికి..**

గతంలో వెల్లుల్ల గ్రామాభివృద్ధి నుండి నియమించబడ్డ ఆలయ కమిటీలు నాటి నుండి నేటి వరకు భక్తులకు సౌకర్యాలను కలిపిస్తువచ్చాయి. భక్తుల సౌకర్యార్థం పదుల సంఖ్యలో షెడ్లను నిర్మించారు. అంతేకాకుండ ఎల్లమ్మ వనంను ఏర్పాటు చేయడంతో భక్తులకు సౌకర్యాలను పెంచారు. త్రాగడానికి వాటర్ ట్యాంకర్లు నిర్మించారు. ప్రతి మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగ కుండ బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పుడు ఎల్లమ్మ తల్లి కాస్త ఎండోమెంట్ పరిధిలోకి వెళ్ళింది. ఎండోమెంట్ పరిధిలోకి వెళితే అభివృద్ధి జరుగుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ పరిధిలోకి వెళ్లి ఆరు నెలలు గడుస్తున్న వివిధ రూపాలలో డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదని భక్తులు అంటున్నారు.

**- రవాణ సౌకర్యాలు.. అసౌకర్యాలు...**

ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లేందుకు మెట్‌పల్లి పాత బస్టాండ్ నుండి పదుల సంఖ్యలో షేర్ ఆటోలు, ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయి. అంతే కాకుండ సొంత వాహనాల్లో భక్తులు వస్తూ ఉంటారు. వాహనాల నిలుపుదలకు పార్కింగ్ స్థాలాన్ని ఆలయ కమిటి ఏర్పరచినప్పటికి స్థలం సరిపోక భక్తులు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపుతున్నారు. వేలాదిమంది భక్తులు తరలివచ్చే వెల్లుల్ల ఎల్లమ్మ దగ్గర పోలీసు బందోబస్తు లేకపోవడం తో ఆకతాయిల ఆగడాలతో పాటు దొంగల బెడద ఉన్నదని భక్తులు అంటున్నారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసులను జాప్యము లేకుండా త్వరగా పరిష్కరించి, బాదితులకు సత్వర న్యాయం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సి ఎస్టి, అట్రాసిటి కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు, బాధితులకు అందించవలసిన లబ్ది పై కమిటి సభ్యులు చర్చించినారు. ముఖ్యంగా జిల్లాలో కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అట్రాసిటి బాదితులకు నిధులు



మంజూరి చేస్తున్నాము కాని అదేస్థాయిలో కేసులు పెరుతున్నాయన్నారు. ఇట్టి కేసులు పెరగకుండా అవగాహన సదస్సులు నిర్వహిస్తే, కొంత వరకు కేసులు పెరగకుండా కట్టడి చేయవచ్చని అన్నారు. పెండింగులో ఉన్న అట్రాసిటి బాదిత కుటుంబాలకు మంజూరి చేయవలసిన రూ. 2 కోట్లు నిధులు మంజూరి చేయాలని ప్రభుత్వమునకు లేఖ వ్రాయడం జరిగిందని కమిటి సభ్యులకు తెలిపారు. ఎస్సి, ఎస్టీలకు సంబందించిన భూములను వేరే ఇతర కులాలకు చెందినవారు కబ్జా చేయకుండా చూడాలని, ఈ కేసులను త్వరితంగా పరిష్కంచాలని కమిటీ సభ్యులు కోరారు. ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లలో ప్రవేశము కొరకు ఎస్సి, ఎస్టీలు పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయని, ఇట్టి విషయమై సంబందిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగిందని ఇట్టి సమస్య నాలుగు, ఐదు రోజులలో పరిష్కరించబడుతుందన్నారు. ఇంకా ఏమైనా సమస్యలున్నచో తన దృష్టికి తెచ్చినచో, పరిష్కరిస్తానన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, జగిత్యాల డిఎస్పీ రఘు చందర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్, అడీషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ కరీంనగర్ కె. రాములు, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సి కార్పోరేషన్ డా. ఎస్. కిషోర్, ఎస్సి ఎస్టి అట్రాసిటి కమిటి సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నలంద హై స్కూల్ విద్యార్థిని ఎంపిక

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల మండలం కల్లూరు రోడ్డు నందు గల ఉన్న నలంద హై స్కూల్ సీబీఎస్సీ విద్యార్థిని రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపికైనట్లు P.E.T అజయ్ తెలిపారు నలంద హైస్కూల్లో చదువుతున్నటువంటి జుర్రు ఆకృతి అండర్ 12 ఇయర్స్ 60 మీటర్స్ రన్నింగ్ లో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ యాజ



మాన్యం డైరెక్టర్స్ ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ పిల్లలకు చదువు తోపాటు ఆటలు కూడా అవసరమని ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అని ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పి పిల్లల్ని అందర్నీ ప్రోత్సహించాడు అలాగే ఈరోజు రాష్ట్రస్థాయిలో మెడల్ సాధించిన ఆకృతిని రాష్ట్రస్థాయిలో కూడా మరెన్నో పథకాలు సాధించాలని అభినందించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఆకృతిని అలాగే వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్‌ని అభినందించారు.

## పద్మశాలి సంఘం మండల కన్వీనర్‌గా సుదర్శన్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల మండల పద్మశాలి సంఘం కన్వీనర్‌గా ఐలాపూర్ గ్రామానికి చెందిన అంబల్ల సుదర్శన్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర తెలంగాణ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. అంబల్ల సుదర్శన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పద్మశాలి సంఘం అభివృద్ధికి పాటుపడుతూ అన్ని గ్రామాల సంఘాలను కలుపుకొని పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేసి పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గోరింటాకు మహోత్సవం

**సూర్య మల్లాపూర్**



ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల మహి ళలకు ఆరోగ్యపంమైన సమస్య లు దూరం అవుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు. మండలంలోని రత్నాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సెక్టర్ సమావేశం నిర్వహించి గోరింటాకు మహోత్సవాన్ని అంగన్‌వాడీ టీచర్లతో ఘనంగా నిర్వహించారు. గోరింటాకు పెట్టుకోవడం సంస్కృతిక సంప్రదాయంతో పాటు ఆరోగ్య కరమైనది తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అన్ని హక్కులు పౌర హక్కులతోనే

## పౌర హక్కులు వ్యక్తి యొక్క ప్రాథమిక హక్కులను నిర్ధారిస్తాయి

**సూర్య ఎండపల్లి**



మండలంలోని చర్లపల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలుంటాయన్నారు. భంగం కలిగించినవారు ఎవరైనా సరే శిక్షార్హులవుతా రన్నారు. కులవివక్ష, అంటరానితనం, వృద్ధులు, దళిత, వెనుకబడిన, తది తర హక్కుల గురించి వివరించారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని సూచించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామచంద్రం మండల వ్యవసాయ అధికారి మహేష్ రెవెన్యూ గిర్దావర్ అన్వేష్ హాస్టల్ వార్డెన్ అప్సర్, సి సి తిరుపతి, ఏఎస్ఐ రాజేశం కానిస్టేబుల్ మల్లేష్ తాజా మాజీ సర్పంచులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిరిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి బ్రదర్స్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



మొహరం వేడుకల్లో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ అయిలాపూర్ దర్వాజా వద్ద భూమ్ సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీరిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

## - డిప్యూటీ తహసీల్దార్ బి. రాకేష్ కుమార్




**సూర్య తిమ్మాపూర్**

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు మండల డిప్యూటీ తహసీల్దార్ బి.రాకేష్ కుమార్. నేడు తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవానికి హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి సభకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉంటు రాజ్యాంగం ద్వారా సక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు.ఏదైనా సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అందరూ తమ హక్కులను పొందాలని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ప్రజలంతా కలిసిమెలిసి ఉంటున్నారని ఇదేవిధంగా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు.అనంతరం అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ సమాజంలో కులాల పట్ల, వ్యక్తుల పట్ల ఆర్థిక అసమానతలు తొలగించడానికి, సమాజంలో అంటరానితనం అనేది లేకుండా నిర్మూలించడమే పౌర హక్కుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై దామోదర్ రావు, ఏఈ సురేందర్ రెడ్డి,పలు డిపార్ట్ మెంట్ అధికారులు,అంబేద్కర్ సంఘ నాయకులు చిరంజీవి, చంద్రయ్యా,సాయిలు మాజీ ఎంపీటీసీ కొత్త తిరుపతి రెడ్డి, భూదరపు శ్రీనివాస్, సిరికొండ కొండల్ రావు,పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రోడ్డ రమేష్, సంపత్ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను సత్కరించిన మార్కెట్ చైర్ పర్సన్

**సూర్య జమ్మికుంట**



మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌లను జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ తమ మాదిగ జాతి అన్ని శాఖల అధికారులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు ఉద్యోగస్తులు పాత్రికేయులు ఒక స్టేజి మీదికి వచ్చి కలుసుకోవడం అభినందనీయమని రానున్న రోజుల్లో మాదిగ జాతి బిడ్డలు ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించగలరని ఎస్సీ వర్గీకరణ సాధించిన తర్వాత తొలిసారిగా జరగనున్న స్థానిక సంస్థల ఎంపిటిసి సర్పంచి జెడ్పిటిసి మున్సిపల్ సహకార సంఘాల ఎన్నికలలో అన్ని పార్టీలలో పనిచేస్తున్న మాదిగ జాతి బిడ్డలు కష్టపడి గెలవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, శాయంపేట ఆకనపల్లి సుజాత, భద్రయ్య నగరం, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై పదవీ విరమణ

**సూర్య గంగాధర**



గంగాధర పోలీస్ స్టేషన్‌లో గత కొన్ని నెలలుగా విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్సై కిష్టయ్యా తన పదవి విరమణ చేశారు. గంగాధర ఎస్సై వంశీ కృష్ణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏఎస్సైని కుటుంబ సభ్యులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తన 38 సంవత్సరాల సర్వీసులో పోలీస్ డిపార్ట్మెంటుకు ఎన్నో సేవలు అందించారన్నారు. పదవి విరమణ తర్వాత కూడా తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సెల్ ఫోన్‌ల అందజేత

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ఇటీవల తమ సెల్ ఫోన్‌లను పోగొట్టుకున్న లబ్ధిదారులకు సోమవారం హుజురాబాద్ టౌన్ సిఐ టి.కరుణాకర్ పోలీస్ స్టేషన్‌లో సెల్ ఫోన్‌లను అందజేశారు. ఇటీవల తరచుగా సెల్ ఫోన్లు పోతున్నాయని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తుండడంతో టౌన్ సిఐ కరుణాకర్ ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోయిన ఫోన్లను రికవరీ చేయడానికిగాను పోలీసులతో ఒక ప్రత్యేక టీమును ఏర్పాటు చేశారు. వీరు నూతన టెక్నాలజీ సిఈఐఆర్ ద్వారా ఫోన్‌లను ట్రేస్ చేసి రికవరీ చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం లక్ష రూపాయలు విలువ చేసే ఐదు మొబైల్ ఫోన్‌లను రికవరీ చేయడంతో సిఐ కరుణాకర్ సెల్ ఫోన్‌లు పోగొట్టుకున్న వారిని స్టేషన్‌కు పిలిపించి ఫోన్లను అందజేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్స్ పొందిన వారు సంతోషం వ్యక్తం చేస్తూ సిఐ కరుణాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే తమకు తెలియజేయాలని, నూతన టెక్నాలజీ ద్వారా వాటిని రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు.

## రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో మెలగాలి

**- నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు**

**- ఎస్ఐ కె. శేఖర్ రెడ్డి**

**సూర్య, వీణవంక/ శంకరపట్నం**

రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో మెలగాలని, నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కె. శేఖర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్స్ వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలని సూచించారు. శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైండోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు, ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకొవడం జరుగుతుందని తెలిపారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరంకు పాల్పడినట్లు అయితే జరిమానాతో పాటు గా జైలు శిక్ష కూడా పడడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని, చట్ట విరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయనని హెచ్చరించారు.

## నిషేధిత పదార్థల అక్రమ విక్రయాల అనుమానంతో డాగ్ స్కోడ్‌తో తనఖీ

**సూర్య గంగాధర**



నిషేధిత పదార్థల అక్రమ విక్రయాల అనుమానంతో డాగ్ స్క్వాడ్‌తో సోమవారం గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తనఖీ చేశారు. మండలం కేంద్రంలో డాగ్ స్క్వాడ్ సిబ్బందితొ కలసి మాదక ద్రవ్యాలు, ఇతర నిషేధిత పదార్థాలు ఏమైనా అక్రమంగా విక్ర్యయిస్తున్నారమేవో అని పాన్ షాపులు ఇతర షాప్‌లలో తనిఖీలు చెయ్యడం జరిగిందని అన్నారు.

## రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో మూడవ తరగతి చదువుతున్నటువంటి శ్యాంసుందర్ ధన్విన్ ఆర్యనాథన్‌లు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు ఎన్నికైనట్టు స్థానిక పీడి బన్సీలాల్ తెలపడం జరిగింది.రాష్ట్రస్థాయి 4వ తరగతి ప్రవేశాలకు రేపటి నుండి హకీంపేటలో గల స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలపడం జరిగింది రాజ్య స్థాయికి ఎంపికైన విద్యార్థులను తిమ్మాపూర్ మండలం విద్యాధికారి శ్రీనివాస్, స్థానిక ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, సిఆర్పిలు నరోత్తం, శ్రీనివాస్,నాగరాజు, పావని, రాజ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారుడుకి బిఎన్ రావు ఫౌండేషన్ చేయూత

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ఉద్యమకారుడు ఆమరణ నిరాహార దీక్ష చేసిన న్యాయవాది మన్నే పరంజ్యోతి ఆరోగ్యం క్షీణించి ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన బి.ఎన్.రావు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్.రావు డా. అలీమ్ కుటుంబ సభ్యులను నగరంలోని విద్యానగర్‌లోని బాధ్యతని గృహము యందు కలిసి పరామర్శించారు. సంస్థ తరపున20 వేల రూపాయల చెక్కును అందజెశారు. కార్యక్రమంలో డాక్టర్ బి.యన్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక నేతగా అడ్వకేట్ జేఏసీ కరీంనగర్ విభాగంలో కీలకంగా వ్యవహరించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఢిల్లీలో సైతం తన గళాన్ని వినిపించి ఉద్యమమే ఊపిరిగా పోరాడిన తెలంగాణ పోరాటయోధుడు మన్నే పరంజ్యోతి న్యాయవాదికి ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయాన్ని అందించమన్నారు. బాధితునికి మరిన్ని వైద్య సేవలు అందించడానికి సంస్థ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రముఖ సామాజికవేత ఎం శ్రీనివాస్ కుమార్, తెరాస నేత మైనార్టీ నాయకుడు మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సిఐ లక్ష్మీనారాయణకు కాంగ్రెస్ నేతల సన్మానం

**సూర్య, జమ్మికుంట రూరల్**




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా సోమవారం జమ్మికుంట రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు జమ్మికుంట రూరల్ సిఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్‌ను శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. రెండు సంవత్సరాలు సంపూర్ణంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా విధులు నిర్వహించిన సిఐ కిషోర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, జిల్లెల్ల తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, డాన్ రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ, వనపర్తి రెడ్డి, అమర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్‌లో

## కరీంనగర్ విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్**



ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరిగినటువంటి జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్‌లో కరీంనగర్ జిల్లా ప్రాంతానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించి 7 గోల్డ్, 1 సిల్వర్, 1 రజత పతకాలను సాధించడం జరిగింది.దీనిలో భాగంగా కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగినటువంటి అభినందన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి గందే సంతోష్, కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దొంతుల మనోహర్, ప్రధాన కార్యదర్శి శ్రీగాద సంతోష్,ఉపాధ్యక్షుడు పెండ్లి రాజేందర్ కోచ్‌లు లహరి, శ్రీజ, రమ్య, నాగమణి, అంజలి పాల్గొన్నారని జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు,సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి రాజేందర్ తెలిపారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలిగేలా పోలీసు అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి

## - ఆర్టీసీ డీఏం నాగభూషణం

**సూర్య గోదావరిఖని**



ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని గోదావరిఖని ఆర్టీసీ డీఏం నాగ భూషణం అన్నారు. సుధీర్ఘ కాలం గోదావరిఖని ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా సేవలందించి పదవి విరమణ చేసిన కేతిరెడ్డి బాల్‌రెడ్డికి డీఏంతో పాటు కార్మికసంఘం నేతలు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. 19 ఏళ్ల పాటు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవ వీరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. అనంతరం వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ సంధ్యారాణి, ఆర్టీసీ ట్రాఫిక్ సీఐ గీతాకృష్ణ, హెడ్‌క్లర్క్ శంకరయ్య, యూనియన్ నాయకులు డీకే స్వామి, జేఆర్ రెడ్డి, అలీబాబా, పద్మావతి, ఇందిరాతో పాటు స్నేహితులు పాల్గొన్నారు.



# క్రీడా పాఠశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - ప్రాంతీయ క్రీడా పాఠశాలలో బాక్సింగ్ శిక్షణ ప్రారంభం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో కొత్తగా బాక్సింగ్ శిక్షణను సోమవారం నుండి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులకు హెడ్ గేర్, గ్లౌసెస్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో రాణించి మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. ఇదివరకు ఉన్న క్రీడలతో పాటు కొత్తగా బాక్సింగ్ శిక్షణ ప్రారంభించామని, పదిమంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని అన్నారు. ఇందుకోసం మరిన్ని సదుపాయాలు, సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మడిపల్లి ఖాళీచరణ్, ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్, అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా కరీంనగర్ బాక్సింగ్ బాధ్యులు జి.మురళి పాల్గొన్నారు.



# అరులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

## - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.



**సూర్య సారంగాపూర్**

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడునని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం సహాయనిధి,కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకం లో భాగంగా 9 రోజులో 9 వేల కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళ సంఘాల ద్వారా 1 లక్ష రుణం మంజూరు చేయబడునని అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా ఉచిత బస్సు,గృహ జ్యోతి పతకాలు అమలు చేస్తున్నామని అన్నారు.పెంబట్ల బీరయ్య గుడి కి %జ+ఖీ% నిధులు 12 లక్షలు మంజూరు అయ్యాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నరసింహా రెడ్డి,వైస్ చైర్మన్ బాపిరాజు,తహసిల్దార్ వహీదుద్దీన్,ఎంపీడీవో చౌదరపు గంగాధర్,గుర్రాల రాజేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సురేందర్,సుధాకర్ రావు,గిర్దవర్ వెంకటేష్,రెవిన్యూ సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దుర్గాభవానీ అమ్మవారికి వంకాయల మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాఢమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని వంకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు బీమాతో ఆర్థిక భరోసా

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## - 37 మందికి 38 లక్షల లోన్ బీమా చెక్కులు

## - ఇద్దరికి ప్రమాద బీమా 20 లక్షలు పంపిణీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బీమా కల్పిస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు బీమా, సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండలంలో 14 మందికి 14,96,457, తంగళ్ళపల్లి మండలంలో ఒకరికి 30 వేలు, గంభీరావుపేట మండలంలో 8 మందికి 7,66,925, వీర్నపల్లి మండలంలో ఇద్దరికి 2,67,434, ఎల్లారెడ్డిపేట మండలంలో 12 మందికి 13,04,133 మొత్తం 38, 64,949 విలువైన చెక్కులు ఆయా స్వయం సహాయక సంఘాల బాధ్యులకు అందజేశారు.

**- ఇద్దరికి ప్రమాద బీమా పంపిణీ**

అలాగే ముస్తాబాద్ మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు సభ్యులు ప్రమాదవశాత్తు మరణించగా, వారికి నామిని లకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల విలువైన చెక్కులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ మన్మధ రావు , ఏ.ఎస్.ఐ ఖాజా నజముద్దీన్ ల ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఎస్.ఐ మన్మధ రావు ,ఏ.ఎస్.ఐ లు ఖాజా నజముద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ సైదులు, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

## -12 తులాల బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**సూర్య ,వేములవాడ**

వరుస దొంగతనాలకు పాల్పడుతున్నఅంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు చేసి, రిమాండ్ తరలించినట్లు, వారి వద్ద నుండి 12 తులాల బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పేర్కొన్నారు.నిందితులు బోదాసు మహేష్ జగిత్యాల జిల్లా, గద్దల స్వప్న నిజామాబాద్ జిల్లా, గోత్రాల బాలామణి నిజామాబాద్ జిల్లా, ఠాకూర్ విశాల్ సింగ్ నిజామాబాద్, నేరెళ్ళ శ్రీనివాస్, జగిత్యాల జిల్లా, నేరెళ్ళ రాణి జగిత్యాల రూరల్ మండలం, జగిత్యాల జిల్లా వాసులుగా గుర్తించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజగిత్యాల జిల్లాకు చెందిన బోదాసు మహేష్ అనే వ్యక్తి నిజామాబాద్ జిల్లాకి చెందిన గద్దల స్వప్న,విశాల్ సింగ్ జగిత్యాల జిల్లాకు చెందిన నేరెళ్ల శ్రీనివాస్,నేరెళ్ల రాణి గోత్రాల బాలమణి అను వారితో ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో తాళం వేసిన ఇండ్లు లక్ష్యంగా ఆర్మూర్, నిజామాబాద్, వేములవాడ,



కొనరావుపేట,బోయినపల్లి ప్రాంతల్లో దొంగతనం చేయడానికి సరైన సమయం కోసం చూస్తుండగా, మే 02వ తేదీ రోజున రాత్రి సమయంలో వేములవాడ పట్టణం సాయి నగర్ ప్రాతంలో దొంగతనానికి పాల్పడగా, మే 23 రోజున మరలా సాయి నగర్ ప్రాతంలో, జూన్ 12వ మ్ రోజున వేములవాడ పట్టణం భగవంతరావు నగర్ ప్రాంతంలో, 11వ తేదీ రోజున రాత్రి సమయంలో ఆర్మూర్ పట్టణంలోని అరుంధతినగర్ ప్రాంతంలో, మే 16 రోజున రాత్రి సమయ%శీ%లో ఆర్మూర్ పక్కన గల పెరకిట్ వినాయకనగర్ ప్రాంతంలో, 25 రోజున అర్ధ రాత్రి సమయ%శీ%లో ఆర్మూర్ పక్కన గల పెరకిట్ వినాయకనగర్ ఏరియాలో ప్రాంతంలో జూన్ 02 రోజున వేకువ జామున ఆర్మూర్ పట్టణంలోని మెడికల్ షాప్ లో, 07 రోజున వేకువ జామున ఆర్మూర్ పట్టణంలోని యోగేశ్వర కాలనీలో, 16 రోజున వేకువ జామున ఆర్మూర్ పక్కన గల పెరకిట్ ఆర్టీసీ కాలనీలో భోదాసు మహేష్ అనే నిందుతుని ఆధ్వర్యంలో దొంగతనాలకు పాల్పడడం జరిగిందన్నారు. దొంగిలించిన సొమ్ముతో జల్సాలకు పాల్పడుతున్న మహేష్ తో సహా ఐదుగురు నిందితులను సాంకేతికత ఆధారంగా తిప్పపూర్ బస్టాండ్ ప్రాతంలో అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 12 తులాల బంగారం,ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోని రిమాండ్ కి తరలించడం జరుగుతుందన్నారు.వరుస దొంగతనాలు చెక్ పెట్టి నింధితులను పట్టుకోవడంలో కృషి చేసిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐలు అనిల్ కుమార్, వెంకట్రాజం, సిబ్బంది గోపాల్, పంతులు, లత, సాహెబ్ హుస్సేన్, దేవేందర్, సంయుద్దీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మనాలి ఠాకూర్‌కు మద్దతు పలుకుతున్న మున్నూరు కాపులు

## - బలమైన రాజకీయ శక్తిగా ఎదగనున్న మనాలి ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గంలోని మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు రాజకీయాలతో సంబంధం లేకుండా శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాకూర్ కు మద్దతు ఇస్తున్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఎన్నికలకు రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి 60 మందికి పై గా ప్రతినిధులు హాజరయ్యారు. అయితే ఈ ప్రతినిధి బృందానికి మనాలి ఠాకూర్ నాయకత్వం వహిస్తూ జెండా ఊపి వారిని దగ్గరుండి పంపించడం చూస్తుంటే మున్నూరు కాపులు ఆమెకు మద్దతు ఇస్తున్నారు అనేది ప్రస్ఫుటం అవుతోంది. నిన్న మొన్నటి వరకు రామగుండం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు సోమారపు సత్యనారాయణ, కోరుకంటి చందర్ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందినవారు అయినప్పటికీ ఆ సామాజిక వర్గం అభ్యున్నతికి పెద్దగా చేసింది ఏమీ లేదు అనేది బహిరంగ రహస్యం. కనీసం కమ్యూనిటీ హాల్ కూడా వారి హయాంలో జరగకపోవడం, ఇతరత్రా కారణాల రీత్యా మున్నూరు కాపు సామాజిక వర్గానికి ఆ



ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు దూరం అయ్యారనే చెప్పుకోవచ్చు. ప్రస్తుత శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆమె ఇక్కడ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు పావులు కదుపుతున్నారు. రామగుండం నియోజకవర్గం లో బలమైన సామాజిక వర్గాల్లో మూడవ స్థానంలో ఉన్న మున్నూరు కాపులు అధికారాన్ని చేజిక్కించుకోవడంలో వారి తరువాతే ఎవరైనా. ఇదిలా ఉండగా రాబోయే ఎన్నికల్లో మనాలి ఠాకూర్ కు అవకాశం వస్తే ఉన్నతమైన పదవులను అధిరోహించే అవకాశాలు సైతం లేకపోలేదు. ఇప్పటికే ఆమె రామగుండం నగరంలోని అన్ని డివిజన్ లలో పర్యటించడంతోపాటు పాలకుర్తి, అంతర్గాం మండలాలలో సైతం పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపుతున్నారు. దీనికి తోడు ఆమెకు ఆమె సామాజిక వర్గానికి చెందిన వారు కూడా మద్దతు పలుకుతుండడంతో ఇక ఆమెకు రాజకీయంగా తిరుగులేదు అని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో సైతం మున్నూరు కాపు సామాజిక వర్గం వారు మనాలి ఠాకూర్ కోసం రాజ్ ఠాకూర్ కు పరోక్షంగా మద్దతు ఇవ్వడంతోనే భారీ మెజార్టీతో గెలుపొందారనే ప్రచారం సైతం లేకపోలేదు.

# సింగరేణి వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన పై నివేదిక

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (జిఎంసి) వైద్య కళాశాలతో పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇంకా మెరుగైన మౌలిక వసతుల కల్పన పై నివేదిక పూర్తి చేయడం జరిగిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలను వైద్య విద్య (అకాడమిక్) సంచాలకులు శివరాంప్రసాద్, టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల, టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల, ఫ్యాకల్టీ వివరాల పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని చెప్పారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన



రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని చెప్పుకొచ్చారు. త్వరలోనే ఇక్కడి వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, కమిటీ సభ్యులు, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల ప్రధాన దారిపై నేలకొరిగిన భారీ వృక్షం

## - తప్పిన పెను ప్రమాదం,ట్రాఫిక్ కు అంతరాయం

## - చర్యలు చేపట్టిన పోలీసులు,సెస్,మున్సిపల్ సిబ్బంది

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలో భారీ వృక్షం నేలకొరిగింది.సిరిసిల్ల పాత బస్టాండ్ నేతన్న విగ్రహం వద్ద 25 ఏళ్ల చరిత్ర కలిగిన పైడి తంగడు చెట్టు సిరిసిల్ల ప్రధాన దారిపై నేలకొరిగింది.ట్రాఫిక్ సిగ్నల్ పడటంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెప్తున్నారు.ఓ చిరు వ్యాపారి పండ్ల బండిపై వృక్షం పడటంతో పూర్తిగా ధ్వంసం అయి రూ. 20 వేల వరకు నష్టం వాటిల్లింది.ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.సంఘటన స్థలంలో ట్రాపిక్ అంతరాయం కలగడంతో పోలీసులు,మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు చేపట్టారు.

# కిష్టంపేట లో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం రెవిన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టంపేట పంచాయతీ సెక్రటరీ మాట్లాడతూ, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ బి ఝా ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య అధికారి మౌనిక, చందుర్తి హెడ్ కానిస్టేబుల్ రంగా రాజన్, కిష్టంపేట ఎంపీ పిఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి,కిష్టంపేట మాజీ సర్పంచు లు, కొమ్ము నరేష్, అంబిరి కల్పనా నరేష్, సత్తి రెడ్డి,కొమ్ము రాజయ్య,మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు,గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం కిష్టంపేటలో వద్నుల తిరుపతి,స్వప్న ఇంటి నిర్మాణానికి మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు,మంజుల భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఇళ్లు కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున మంజూరు చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమం లో కిష్టంపేట పంచాయతీ సెక్రటరీ పర్శరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ గసికంటి శంకర్, మాజీ సర్పంచ్ సత్తి రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, గంగుల పరమేష్ పాల్గొన్నారు.

# కలెక్టర్ ఎదుట వీర్నపల్లి రైతుల ధర్నా

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని 9వ ప్యాకేజీలో పట్టా భూములను కోల్పోయిన రైతులు ఉదయం నుంచి కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు బాధిత రైతులు మాట్లాడుతూ.. భూములు కోల్పోయిన తమకు వెంటనే తిరిగి పట్టాలు ఇచ్చి ఆన్లైన్ చేయాలన్నారు. తమ బ్యాంకు ఖాతాల్లో యథావిధిగా రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కోరుతున్నారు. ధర్నా కార్యక్రమం ఇంకా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, జాలపల్లి మనోజ్ కుమార్ ,రైతులు పిట్ల నాగరాజు ,నర్సయ్య ,ఓగ్గు అనిల్ ,శంకరయ్య, మోజేష్, నాంపల్లి ,చంద్రయ్య, మండల కేంద్రానికి చెందిన బాధిత రైతులు పాల్గొన్నారు.

# అడియాశలైన ఈటెల అభిమానుల ఆశలు

**సూర్య, హుజురాబాద్.**

మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి రాకపోవడంతో ఈటెల రాజేందర్ అభిమానుల ఆశలు అడియాశలయ్యాయి. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈటెల రాజేందర్ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసే టిఆర్ఎస్ లో టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తర్వాత స్థానం పొందాడు. బీసీ నేతగా ఆయనకు నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. కెసిఆర్ సైతం పార్టీలో ఉన్నప్పుడు ఆయనకు తన తర్వాతి స్థానం ఇచ్చారు. వివిధ కారణాలవల్ల ఈటెల రాజేందర్ టిఆర్ఎస్ నుండి బయటికి రావడం మళ్లీ బీజేపీలో చేరడం హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిపోయాయి. తర్వాత కాలంలో కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఈటల రాజేందర్ పనిచేశారు. టిఆర్ఎస్ను గద్దె దింపుతామని శపథం చేసి మరి రాష్ట్రమంతా పర్యటించారు. 2023లో శాసనసభకు జరిగిన సాధారణ ఎన్నికల్లో ఈటల రాజేందర్ హుజురాబాద్ నుండి, గజ్వేల్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. కానీ రెండు చోట్ల ఓడిపోయారు. తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి నుండి ఎంపీగా విజయం సాధించారు. అప్పటినుండి బిజెపిలో ఒక బలమైన బిసి నాయకుడు గా పేరు పొందారు. ప్రస్తుతం తెలంగాణలో బీసీ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీ నాయకుడైన ఈటెల రాజేందర్ కు



వస్తుందనే ప్రచారం జరిగింది. గత రెండు మూడు రోజులుగా అధ్యక్ష పదవి రేసులో ఈటల రాజేందర్ ఉన్నారన్న వార్తలు వచ్చాయి. బీసీ నినాదం బలం గా ఉన్న సమయంలో ఎలాగైనా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఈటెల రాజేందర్ కు వస్తుందని హుజురాబాద్ ప్రాంత ఈటెల అభిమానులు ఆశించారు. కానీ బిజెపి అధిష్టానం మాత్రం రామచందర్రావు పేరు ప్రతిపాదించడంతో ఈటెల రాజేందర్ కు అవకాశం చేజారినట్లు అయ్యింది. దీంతో ఈటెల అభిమానులు పెంచుకున్న ఆశలు అడియాశలు అయ్యాయి. పలువురు నాయకులు తమ నేతకు పదవి రాకపోవడంతో నిరాశకు గురయ్యారు.

# వ్యళ్ల హరీష్ రెడ్డి కి బీఆర్ఎస్, అభిమానుల ఘన స్వాగతం

## - హరీష్ రెడ్డి రాకతో రామగుండంలో వేడెక్కనున్న రాజకీయాలు!

**సూర్య-గోదావరిఖని:**

ప్రశ్నించే గొంతుక, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యళ్ల హరీష్ రెడ్డి సోమవారం తెల్లవారుజామున సొంత గడ్డపై అడుగుపెట్టారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రామగుండం ప్రాంతానికి చెందిన ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా రామగుండం నియోజకవర్గంలో ఎంతోమంది నిరుపేద ప్రజలకు అండగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన సొంత గడ్డపై అడుగుపెట్టడంతో ఆయన అభిమానులు సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. అమెరికాలో బీఆర్ఎస్ పార్టీకి ఎన్ఆర్ఐ నాయకులుగా వ్యవహరిస్తున్న హరీష్



రెడ్డి రామగుండం నియోజకవర్గంలో బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే కాకుండా రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న పలు కార్యక్రమాల విషయంలో కూడా ఆయన నిత్యం స్పందిస్తూ ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన ఏకంగా అమెరికా నుండి తన సొంత గడ్డ రామగుండం పై అడుగుపెట్టడంతో ఒక్కసారిగా ఇక్కడ రాజకీయాలు వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. సుమారు 50 వాహనాలలో హరీష్ రెడ్డికి స్వాగతం పలికేందుకు ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు ప్రజలు తరలి వెళ్లారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో బీఆర్ఎస్ నాయకులు జాహిద్ పాష, పోలాడి శ్రీనివాసరావు, భాస్కర్ రెడ్డి, బురుగు వంశీకృష్ణ, రామస్వామి, బోట్ల పోషం, పిడుగు శ్రీనివాస్, అతహారుద్దీన్, అబ్దుల్ గఫూర్, రంగు దుర్గాప్రసాద్, మాడిశెట్టి రవి, సురేష్, అనిల్ తదితరులు ఉన్నారు.

## మెగాస్టార్ జన్మదినమున చిత్రం ఆడియో విడుదల.

### - శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న పూనకాల లోడింగ్ చిత్రం.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి, నవాబుపేట, కోహెడ మండలంలో రామచంద్రపూర్, బెజ్జంకి మండలంలో ని గాగిలాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా పూనకాల లోడింగ్ చిత్రం షూటింగ్ సన్నివేశాలను తిరగవేగంగా జరుగుతుంది. మన క్రియేషన్స్ పతాకంపై రూపుదిద్దుకుంటున్న పూన కాల లోడింగ్ చిత్రము హుస్నాబాద్ తో పాటు నియోజకవర్గంలోని ఆగస్టు 22వ తేదీ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని పూనకాల లోడింగ్ చిత్రం లోని పాటలను ఆడియో ద్వారా విడుదల చేయనున్నట్లు పూనకాల లోడింగ్ సినిమా దర్శకులు బివి అంజన్న ప్రసాద్ సోమవారం పాత్రికేయులకు తెలియజేశారు. ఈ చిత్రంలోని కీలక సన్నివేశాలను ప్రధాన నటీనటులు బొలుమల్ల రాజమౌళి, సుద్దాల చంద్రయ్య, అశ్విన్ పీతాంబరం, సుంకె సుధాకర్ లపై చిత్రీకరించారు ఈ చిత్ర నిర్మాత సుద్దాల చంద్రయ్య ఎక్కడ రాజీ పడకుండా ఈ చిత్రాన్ని పూర్తి చేయుటకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు ఈ చిత్రంలోని తారాగణం .ఆకుల రాజు పటేల్. సుద్దాల చంద్రయ్య. సీతామహాలక్ష్మి. గూడూరు శ్రీనివాస్. శ్రీలత. హర్షవర్ధన్. నిహారిక. అశ్విన్ పితాంబరం. జాను. బొలుమల్ల రాజమౌళి. సుంకె సుధాకర్. బేబీ వేదశ్రీ, శ్రీ శాణవి తదితరులు నటిస్తున్నారు సాంకేతిక నిపుణులు. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ. మహంకాళి ఆంజనేయులు. కెమెరా . సిద్ధార్థ ప్రసాద్ .మేకప్. రఘు తేజ. సంగీతం.%వా%. శంకర్. ఫైట్స్. అవినాష్. B.Vఅంజనీ ప్రసాద్ నిర్మాత. సుద్దాల చంద్రయ్య. సహ నిర్మాతలు. గూడూరి శ్రీనివాస్. ఆకుల రాజు పటేల్. రచన .దర్శకత్వం.%దీ.ఎ%. అంజనీ ప్రసాద్.

## వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం సన్ రైజ్ హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ చెన్న కుమారస్వామి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి అనూహ్య స్పందన లభించింది.మొత్తం 150 మందికి ఈ శిబిరం లో గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు, రక్త పోటు, మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సన్ రైజ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వెంకటేష్, దంత వైద్యులు చిన్మయి,క్యాంపు మేనేజర్ కొత్తూరు రాజేందర్ క్యాంపు కోఆర్డినేటర్ క్యాతం సతీష్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి సిబ్బంది, పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల పై ఏక్సయిజ్ ఎస్పీకి ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఇసి సభ్యుడు పిర్యాదు.

**సూర్య. ఇల్లంతకుంట.**

జిల్లాలోని గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తూ అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారని వారిపై, వెంటనే మూసివేసేలా చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సయిజ్ శాఖ ఎస్పీకి ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఇ సి సభ్యుడు అన్నాడి సత్యనారాయణ రెడ్డి సోమవారం పిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపు ల్లో ఒక మద్యం సీసా పై రూ. 100ల నుండీ రూ.150 వరకు విక్రయించి ప్రజలను మోసం చేస్తున్నారని, గ్రామాల్లో బెల్ట్ షాపులు ఇళ్లలో నిర్వహించడం వల్ల రహదారులపై వరకు ద్విచక్ర వాహనాలు నిలపడం వల్ల పెద్ద వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న పాపన పోలేదన్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపులను, ఏమ్మాఆర్పీ ధరల కంటే విక్రయాలకు అడ్డుకట్టవేయాలని పిర్యాదు లో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులందరికీ గెజిటెడ్ హోదా కల్పించాలి.

### - ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్.

**సూర్య,రాయికల్**



ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేని ఇరవైనాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు.పొలాస గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పోలా చంద్రశేఖర్ రావు, కోనాపూర్ ఎఫ్.ఎ.సి హెచ్.ఎం, స్కూల్ అసిస్టెంట్ హిందీ శంకరయ్య ల ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా వారిని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లు శాలువాతో ఘనంగా సత్కరించి భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి, భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి ఆర్థిక భారం లేని నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి,తెలుగు హిందీ పండితులను నియమించి,మిగిలిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని, 60% పి.ఆర్.సి ని ప్రటించి పెండింగ్ బిల్లులు,డి.ఎ లు ప్రకటించాలని కోరారు.

## కూకట్ల నవీన్ అరెస్టు విడుదల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సోమవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే యాదవ ఆత్మ గౌరవ సభకు బయలుదేరి వెళుతున్న యాదవ విద్యార్థి సంఘం నాయకులు కూకట్ల నవీన్ తో పాటు తొట్ల బిక్షపతి యాదవ్, కుమార్ యాదవ్ లను పోలీసులు అరెస్టు చేసి విడుదల చేశారు. యాదవ ఆత్మగౌరవ సభ బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ పిలుపుమేరకు హైదరాబాదులో నిర్వహించబోయే మహాసభకు యాదవ నాయకులు తరలి వెళ్తున్న క్రమంలో కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు అరెస్టు చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. వెంటనే యాదవులకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని, రెండోదశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, కార్పొరేషన్ కోసం పదివేల కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పరిధిలో గల ఆదర్శనగర్ సానా గార్డెన్ లో సోమవారం జరిగిన ఎన్నికలకు 320 జి. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ మాలేటి శ్రీనివాస్ రావు, జెడ్ సి జి సునీత ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పి విజయ్ కుమార్ నియవి ంతుల య్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఇనగంటి భాస్కరరావు, బోనాల వెంకటని ్వామి, క్లబ్ సర్వీస్ చైర్మన్ మచ్చ గిరి రాము, క్లబ్ సభ్యత్వ చైర్మన్ సిహెచ్ లింగమూర్తి, క్లబ్ మార్కెట్ చైర్ మెన్ గా జబ్బర్ ఖాన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా కోలేటి మారుతి, బండ సాయి శంకర్, తిమ్మరాజు శరత్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ గా కోలేటి చంద్రశేఖర్, క్లబ్ ఎల్ సి ఎఫ్ చైర్ పర్సన్ గా చొప్పరి సంతోష్ ఎన్నికయ్యారు. దీంతో నియమితులైన అధ్యక్ష కార్యదర్శుల తో పాటు కోశాధికారి విజయ్ సాన రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, పి విజయ్ కుమార్ లను, సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ఏలూరు లో సింగరేణి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే రిటైర్డ్ అయిన తర్వాత వివిధ ప్రాంతాల్లో ఉద్యోగులు స్థిరపడ్డారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు పట్టణంలో స్థిరపడ్డ రిటైర్డ్ ఉద్యోగులందరూ ఏకతాటిపైకి వచ్చి గెట్ టు గెదర్ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ సాధక బాధలను పంచుకున్నారు.

# ఆర్జీ -2 ఏరియా లో 130 శాతం బొగ్గు ఉత్పత్తి

## - ఏరియా జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–2 ఏరియా జూన్ మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య విలేకరుల సమావేశంలో తెలియజేశారు. జూన్ మాసానికి సంబంధించిన నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 5,50,000 టన్నులకు గాను 7,16,380 టన్నులు ( 130 శాతం), ఓబీ వెలికితీతలో 48,50,000 క్యుబిక్ మీటర్లగాను 49,62,870 క్యూబిక్ మీటర్లతో 102 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025 –26 ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 13,07,400 టన్నులకు గాను 19,21,637 టన్నులు ( 147 శాతం), ఓబీ వెలికితీతలో 1,58,50,000 క్యుబిక్ మీటర్లగాను 1,62,99,558 క్యూబిక్ మీటర్లతో 103 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తెలిపారు. అలాగే జూన్ మాసంలో ఓసీపీ–3 సిహెచ్ పి నుండి 7,49,261 టన్నులు, ఈ ఆర్థిక సంవత్సరంలో 25,09,929 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని వారు తెలిపారు. జూన్ మాసం లో కంపెనీ మొత్తంలో అత్యధిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం జరిగిందని ఇందుకు ఉద్యోగులందరికి శు భాకాంక్షలు తెలిపారు. రాబోయే వర్షా కాలంలో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 2025–26 ఆర్థిక సంవత్సరంలో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు



సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏ.రాముడు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, అఫిషియేటింగ్ ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) %డి% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, సివిల్ డీజీఎం ధనుంజయ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, ఏరియా వర్క్ షాప్ డిజిఎం రాంరెడ్డి, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ లో రాజకీయ జోక్యం నివారించాలి

## - ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో రాజకీయ జోక్యం నివారించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఏపిఏ డివిజన్ అడ్రియాల గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి సాధించిన టువంటి కార్మిక హక్కులను వివరించారు. కార్మికులు వారి పిల్లల కోసం లక్షల రూపాయలు విద్య కొరకు ఖర్చు చేయుచున్నారని వాటిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం తో సెంట్రల్ సిలబస్ విద్యను భూపాలపల్లి, కొత్తగూడెం, రామగుండంలో సెక్టార్–3 పాఠశాలలలో ప్రారంభించినారని, కార్మికులకు ప్రమోషన్ పాలసీలో ప్రమోషన్ వచ్చిన ప్రతి కార్మికునికి ప్రమోషన్ ఇంక్రిమెంట్లు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో కార్పొరేట్ వైద్యం కోసం హైదరాబాదులో సింగరేణి కార్పొరేట్ వైద్యశాలను ఏర్పాటు చేయించడం జరుగుతుందని, అదే విధంగా సొంతింటి పథకాన్ని అమలు చేయడానికి కృషి చేస్తోందన్నారు. అలాగే జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి వచ్చే 26 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వివిధ యూనియన్ల నుండి సుమారుగా 40 మంది ఏఐటియుసి యూనియన్ లో చేరగా, వారికి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కండువా కప్పి



యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ మెంబర్లు రాఘవ, బండి భాస్కర్ రాజు, ట్రేడ్మెన్ ఇంచార్జ్ అని సంతోష్, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు రమేష్, బానోతు రాజేష్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీలు గద్దం రమేష్, కేతా శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సేఫ్టీ కమిటీ సభ్యులు సతీష్, నాగేందర్, రూప్ సింగ్, మైన్ కమిటీ సభ్యులు షిఫ్ట్ ఇన్చార్జులు, కార్మికులు పాల్గొన్నారు.

# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

## - ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, సమష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సోమవారం ఆర్జీ–3 డివిజన్ ఓసిపి–2 ఉపరితలగనిలోని ఎస్ అండ్ డి విభాగం నందు బి.ఇ.ఎం.ఎల్. కంపెనీ నుండి సుమారు రూ.4 కోట్ల 91 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల షావెల్ యంత్రాన్ని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయడం కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, సమష్టి కృషితో, భద్రత తో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, యంత్రంలో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు. యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా నియమాలు పాటించడం లో అలసత్వం వహించవద్దని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తున్న ఓసీపీ–2 మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ కార్యదర్శి రామిండ్ల మనోహర్, బిఇఎంఎల్ ప్రతినిధులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# గంజాయి పై ఉక్కు పాదం మోపాలి

## - రాత్రి వేళల్లో నిఘా పెంచాలి

## - పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

యువత పెడదారిన పట్టకుండా గంజాయి పై ఉక్కు పాదం మోపే బాధ్యత ప్రతి పోలీస్ సిబ్బందిపై ఉందని పెద్దపల్లి జిల్లా డిసిపి, పి. కరుణాకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. తనిఖీల్లో రికార్డులను పరిశీలించారు. అలాగే క్రైమ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉన్నచో తెలియజేయాలని సిబ్బందిని డిసిపి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని దీనిపై నిఘా పెంచి ముఖ్యంగా గంజాయి ఎక్కడి నుంచి వస్తుందో నిఘా పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి చోట కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రాత్రివేళ గస్తీ తిరుగుతూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. వంద నంబర్ డయల్ పై వెంటనే స్పందించాలని అన్నారు. ఆయన వెంట గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు, ఎస్సై కొట్టే ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## - జీఎంలు నరేంద్ర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని జీఎం కార్యాలయం నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఏరియా పర్యావరణ విభాగాధిపతి పి.రాజారెడ్డి జి.యం కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జి.యం.లు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టటానికి మనమందరం కృషి చేయాలని కోరారు. వివిధ సందర్భాల్లో మనం నాటుతున్న మొక్కలను సంరక్షించాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం ప్రపంచమంతా ఎదుర్కొంటున్న ప్లాస్టిక్ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. అనంతరం జూన్–5, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీఎం కార్యాలయ ఉద్యోగులకు పర్యావరణంపై నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ఎస్టేటు జీఎం బండి సత్యనారాయణ, విభాగాధిపతులు చంద్రశేఖర్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, ఐలయ్య, రాజేశ్వరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 ప్రాజెక్ట్ లో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కారించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ–3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య సోమవారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. 240 మాస్టర్స్ పూర్తి చేసిన మహిళ కార్మికులకు ప్లే డే లు కల్పించాలని, మహిళ కార్మికులకు యాక్టింగ్ మాస్టర్స్ కల్పించాలని, తద్వారా వారికి ఆర్థిక పరమైన మరియు ప్రమోషన్ల లోను అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు. వర్క్ షాప్ లో పని చేస్తున్న మహిళ కార్మికుల కోసం వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, వీవో ఆఫీసు, మేనేజర్ ఆఫీస్, వెల్ఫేర్ సెక్షన్, సేఫ్టీ, స్టోర్స్ లో పని చేస్తున్న ఉద్యోగులు అందరికీ క్లరికల్ సిబ్బంది, జనరల్ అసిస్టెంట్ కార్మికులకు 50 శాతం కి తగ్గకుండా ప్లే డే లు కల్పించాలని, ఆఫీస్ లలో ఉద్యోగులకు పని ఒత్తిడి లేకుండా సరిపడా స్టాఫ్ ఉండేలా చూసుకోవాలని (ఎడ్యుకేటెడ్ జనరల్ అసిస్టెంట్ సేవలు వినియోగించుకునేలా చూసుకోవాలి), ఆఫీస్ సిబ్బందికి ఫర్నిచర్ లేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కావున వారికి కొత్త ఫర్నిచర్ కేటాయించాలని, స్టోర్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి రోజు సుమారు 5 కిలోమీటర్ల వరకు నడవాల్సి వస్తుంది, కావున ఇది వరకే అందుబాటులో ఉన్న చిన్న గేట్ ను తెరిపించాలని, పిడబ్ల్యుడి రోడ్డు నుండి ఓసిపి–2 టెంపుల్ వరకు బ్లాక్ టాప్ రోడ్డు వేయించాలని, ముందు వర్షాకాలం వరకు స్టోన్ చిప్స్ స్ప్రెడ్ చేయాలని, ఓసీపీ–2 వద్ద అన్ని బస్సులు ఆగేటట్లుగా రెక్వెస్ట్ బస్ స్టాప్ అరేంజ్ చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు దేవ శ్రీనివాస్, చిప్ప సురేష్, కుమ్మరి కుంట వెంకటేష్, గండి శ్రీనివాస్, గాండ్ల సతీష్, పిడుగు సురేష్, గూడ సంతోష్, బర్ల సుధాకర్, దూళికంటి రాఘవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ప్రశంసా పురస్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**




లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్త గౌడ్ చేసిన ఉత్తమ సేవలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320%+% గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ప్రశంస పురస్కారం అందజేశారు.ఆదివారం రాత్రి మంచిర్యాల లోని వి స్క్వేర్ బాంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో దత్త గౌడ్‌కు అరుదైన గౌరవం దక్కింది.2024–25 లయన్ స్టిక్ సంవత్సరానికి గాను ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాల నుంచి 2258 మంది పేద ప్రజలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి కళ్ళలో వెలుగులు నింపారని,ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారని గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కొనియాడారు.

# మానసిక సమస్యలను నిర్లక్ష్యం చెయ్యొద్దు.

## - సైకాలజిస్ట్ కె.పున్నం చందర్

**సూర్య సిరిసిల్ల టౌన్**

చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలోనీ మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ద్వారా సోమవారం ప్రగతి నగర్ లోని కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించినారు.ఈ సందర్భంగా పున్నంచందర్ మాటడుతూ మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని,కార్మికులలో నిద్ర సమస్యలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. నిద్రలేమి వల్ల అనేక మానసిక సమస్యలు,శారీరక అనారోగ్యాలు వస్తాయని తెలిపారు.వ్యక్తిలో జీవన శైలి వ్యాధులు బ్లడ్ ప్రెషర్,డయాబెటిస్,క్యాన్సర్స్, ఆత్మహత్య ఆలోచనలు ఎక్కుగా ఉంటున్నాయని, ప్రతికూల ఆలోచనల్ని విడనాడి అనుకూల దృక్పథాన్ని



అలవర్చుకోవడం ద్వారా చిన్న చిన్న మార్పులు చేసుకోవడం అనేక జీవన శైలి వ్యాధుల బారి నుండి బయట పడవచ్చని అన్నారు. కార్మికుల కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య వివాదాలు ఎక్కువగా ఉన్నాయని మైండ్ కేర్ సెంటర్ ద్వారా ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమస్య ఉండటం సహజమని వాటి పరిష్కార మార్గాల మీద దృష్టి నిలిపి ఓపికతో పరిష్కరించుకోవాలని అన్నారు.కార్మికుల్లో పొదుపు ప్రవృత్తి తక్కువగా ఉందని,తమ ఆదాయంలోంచి కొంత ఆదాయాన్ని పొదుపు చేయడం అలవర్చుకోవాలని అన్నారు.సిరిసిల్ల ప్రభుత్వ వైద్యశాలలో శారీరక,మానసిక ఆరోగ్య వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ పవర్ లూమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని,ఎటువంటి మానసిక సమస్య ఎదురైనా తమను సంప్రదించాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది కొండ ఉమ,రాపెల్లి లత,బూర శ్రీమతి,కార్మికులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

**సూర్య- సుల్తానాబాద్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త కృషి చేసి సత్తా చాటాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి లు అన్నారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన సోమవారం స్థానిక వైశ్య భవన్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీజేపీ, విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. న వృద్ధాప్య పింఛన్ల ఆలస్యం, రేషన్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ కోతలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని. ప్రతి బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం, బీజేపీ నాయకులు కామని రాజేంద్రప్రసాద్, కొమ్ము తిరుపతి, కందుల శ్రీనివాస్, గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, ఎస్ఎంసి వనజ, లంక శంకర్, చిట్టవేణి సదయ్య, గజబీంకర్ పవన్, లతో పాటు పలువురు బూత్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, యువమోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథనిలో తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష

**సూర్య మంథని**




కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం మంథని పట్టణంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష చేపట్టారు. మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రతి ఉద్యమకారుడుకి గుర్తింపు కార్డు, మండల కేంద్రంలో 250 గజాల ఇంటి స్థలం, ప్రతినెల 20వేల పెన్షన్ మరియు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని కోరుతూ శాంతియుత దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ మంథని సంపత్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, మంథని నియోజకవర్గం కన్వీనర్ వేల్పుల గట్టయ్య, మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, ముత్తారం మండల అధ్యక్షులు బండారి సుధాకర్, డిగంబర్, రోడ్డ లింగయ్య, ముసుగుల ప్రభాకర్ రెడ్డి, ఎండి సర్వర్, దేవల విజయ్ కుమార్, తాటి బుచ్చయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### - జిందం చక్రపాణి

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిరిసిల్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట శాంతియుత దీక్ష చేపట్టారు.సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష చేపట్టగా భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పూలదండలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తామని వారికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని వాటన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలాన్ని ఇవ్వాలని,ప్రతినెల 25వేల పెన్షన్ మంజూరు చేయాలన్నారు.పదివేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల ఎంపిక కోసం ఒక కమిటీ వేయాలని,ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యమకారులకు 20 శాతం అవకాశం కల్పించాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్,బింగి ఇజ్జగిరి,మామిడాల రమణ,కొండ శంకర్,కొక్కుల ఆంజనేయులు,గుజ్జే దత్తాత్రే,సబ్బని శాంత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు తీరని అన్యాయం

### - బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఉద్యమకారుల త్యాగాల పునాదులమీద ఏర్పడ్డ తెలంగాణాలో కేవలం కేసీఅర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డదని బిజెపి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన శాంతి దీక్షకు సోమవారం గుజ్జుల మద్దతు తెలిపారు. ఉద్యమకారులను నేరుగా కలిసిన ఆయన వారితో చర్చించారు. అనంతరం మీడియాతో గుజ్జుల మాట్లాడుతూ, అదిగో, ఇదిగో అంటూ పదేళ్ళు కాలం వెళ్ళదీసిన బీఅర్ఎస్ ఉద్యమకారులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఉద్యమకారుల ఊసురు తగలడంవల్లే తెలంగాణాలో అధికారం పోయిందని విమర్శించారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బిఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని పెన్షను, కూడు, గుడ్డకోసం అడిగితే జైళ్ళపాలు చేస్తోందని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందేనని గుజ్జుల స్పష్టం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి నాయకులు పల్లె సదానందం, పర్స సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్ కుమార్, ఎండి ఫహీం, జ్యోతి, కొండల్ తదితరులు ఉన్నారు.

## పదోన్నతి పై వెళ్తున్న ఫైనాన్స్ ఎజిఎం కు ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తూ కార్పొరేట్ కార్యాలయం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఇంటర్నల్ ఆడిట్ విభాగాధిపతిగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న పి.శ్రీనివాసులు ను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సోమవారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తునికి ఆరు నెలల జైలుశిక్ష

### - 500 రూపాయల ఫైన్

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం నారాయణ పల్లి (కట్టకిందిపల్లి) గ్రామానికి చెందిన కొత్తి రెడ్డి రాజిరెడ్డికి సుల్తానాబాద్ కోర్టు ఆరు నెలల జైలు శిక్ష, రూ 500 ల జరిమానా విధించినట్లు ఎలిగేడు ఎస్సై టీ. సత్యనారాయణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నారాయణ పల్లిలోని చింతి రెడ్డి రమణారెడ్డి, అదే గ్రామానికి చెందిన కొత్తి రెడ్డి రాజిరెడ్డి ల మధ్య పాత ఇంటి హద్దుల విషయంలో గొడవలు జరుగుచుండగా ఆ గొడవల కారణంగా కొత్తిరెడ్డి రాజిరెడ్డి, అతని కొడుకు కొత్తిరెడ్డి మహేందర్ రెడ్డి అనే వ్యక్తులు 2016 జూన్ 8న ఉదయం 10:30గంటలకు సమయంలో పారతో చింతిరెడ్డి రమణారెడ్డిని తలపై కొట్టడంతో రక్త గాయాలైనట్లు తెలిపారు. రమణారెడ్డి భార్య చింతరెడ్డి లక్ష్మి ఇచ్చిన దరఖాస్తు పై అప్పటి ఎస్సై ఎండి రఫిక్ ఖాన్ కేసు నమోదు చేసి విచారణ జరిపి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సుల్తానాబాద్ నందు చార్జిషీట్ దాఖలు చేసినట్లు చెప్పారు. ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సుల్తానాబాద్ కోర్టు నందు కేసు విచారణ జరిగి ఇరువర్గాల వాదనను విన్న కోర్టు కొత్తిరెడ్డి రాజిరెడ్డి నేరం చేసినట్లు రుజువు కావడం వలన అతనికి 6 నెలల జైలు శిక్ష , రూ.500ల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.



## సినిమా షూటింగ్ కోసం సీతారామచంద్రస్వామి ఆలయం ఎంపికపై హర్షం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మోట్లపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి సీతారామచంద్రస్వామి శివాంజనేయ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సర్వాయి పాపన్న చరిత్ర సినిమా షూటింగు కోసం దేవాలయం ఎంపికపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సర్వాయి పాపన్న చరిత్ర సినిమా షూటింగ్ సభ్యులు మోట్లపెల్లి ఆలయం వద్దకు వచ్చి లొకేషన్ ఎంపిక చేయడం మా గ్రామానికి ఎంతో గొప్పతనమని యూనిట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనిట్స్ సభ్యులతో పాటు మల్లేశం గౌడ్, అంజి గౌడ్, శ్రీనివాస్, రవి, మహేందర్, నరేష్ ఆలయ చైర్మన్ దొమ్మటి రవి వైస్ చైర్మన్ శ్రీనివాస్ సమ్మయ్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి నూతన ఎస్ఐ ని సన్మానించిన ఐఎన్టియుసి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన టి.శ్రీనివాస్ ని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో మా యొక్క సహాయ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బుద్దే సదానందం ,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు...

## - పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి బ్రదర్స్

సూర్య కోరుట్ల



కోరుట్ల పట్టణ గంగంపేట 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏఆర్ అక్బర్ ఆధ్వర్యంలో 17వ వార్డుకు చెందిన సుమారు 200 మంది యువకులు మహిళలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అల్లు తౌసెండ్ యూత్ టీం సభ్యులకు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఒక్క రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు జనరల్ నిధుల నుండి వార్డుల అభివృద్ధి కృషి చేస్తున్నామన్నారు. కోరుట్లలో మెట్‌పల్లిలో హైడ్రా లేదన్నారు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు హై మాస్ లైట్ మంజూరు చేస్తున్నట్లు జువ్వాడి నర్సింగరావు ప్రకటించారు ప్రజలకు ఏ సమస్య వచ్చిన తన వద్దకు వచ్చిన సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా న్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ఆవరణలో వనమహోత్సవం

సూర్య, రాయికల్



రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర నాగాలయ దేవాలయం ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా గులాబీ,మందారం,మున్నిగా,పత్రి, మారేడు,ఉసిరి,తెల్ల గన్నేరు మొక్కలు నాటడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాయికల్ ఏం.పి.ఓ సుష్మా,దేవాదాయ శాఖ జగిత్యాల డివిజనల్ పరిశీలకులు రాజమొగిలి,ఆలయ కార్యనిర్వాహణాధికారి ముద్దం విక్రమ్,ఆలయ చైర్మన్ దానవేని రాము,అర్చకులు రాజరాజేశ్వర శర్మ, పంచాయత్ సెక్రటరీ రాజేష్, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్,కమిటీ సభ్యులు ఏనుగు నాగిరెడ్డి, మాద రమేష్,తునికి రంజిత్, దేవాలయాల సిబ్బంది కూకట్ల రాజేందర్,శివ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### - కోడం రమణ

02 సూర్య సిరిసిల్ల టౌన్



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలంటూ దేశం, రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆధ్వర్యంలో జూలై 9న చేపట్టబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొంటున్నా రని తెలియజేస్తూ సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో జిల్లా హాస్పిటల్ సూపరింటెంట్ లక్ష్మీనారాయణకి సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, నాయకులు బెజుగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చాలు చిత్తడే

సూర్య,మంథని రూరల్



మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలోని మట్టి రోడ్డు చిన్న పాటి వర్షానికే బురదగా మారింది. దీంతో పొలాలకు వెళ్లే రైతులు నరకయాతన పడుతున్నారు.రైతులు వరి పంటలు వేయడానికి పొలాల పనులు యధావిధిగా ప్రారంభమయ్యే సమయంలో రోడ్డు బురదమయంగా మారింది. హనుమాన్ టెంపుల్ కు వెళ్లడానికి ప్రజలు,భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే చాలు చిత్తడే,ఇప్పటికైనా అధికారులు స్పందించి బురద మట్టిని తొలగించి గట్టి మట్టి,కంకర పోయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేయాలి

సూర్య జగిత్యాల అర్బన్



రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు అన్నారు. మహమ్మద్ జాల్ పికర్ అలీ ఎస్ జి టి ఎం పీ పీ ఎస్ పొలస ఉర్దూ మీడియం పదవి విరమణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం మహమ్మద్ జుల్ ఫికార్ అలీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్, అబ్దుల బేగ్ ఆత్మ చరణ్ రావు తస్లీమా పాషా పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### - కలెక్టర్

సూర్య ఇందూర్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 127 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### - జిల్లా కలెక్టర్

సూర్య - మోపాల్



నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చొరవ చూపాలని నిజామాబాద్ కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రాప్ అవుట్ ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించాలని అన్నారు. రానున్న వారం రోజుల పాటు విద్యార్థుల ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ బడుల్లో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. డీఈఓ అశోక్, ఎంఈఓలు, అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదల పట్ల శ్రద్ధ వహించాలి

సూర్య,రాయికల్



రాయికల్ మండలంలో ఐసిడిఎస్ సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో రాయికల్ సెక్టర్,ఇటిక్యాల సెక్టర్ అంగన్వాడి ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ్ అభియాన్ కోఆర్డినేషన్ లక్ష్మణ్, సూపర్వైజర్ పద్మావతి,ఇటిక్యాల సూపర్వైజర్ సువర్ణ,రోజు వారి పిల్లల హాజరు,ఆన్లైన్ నమోదు వంటి అంశాలపై అవగాహన కల్పించి,శ్యామ్ మ్యామ్ అనగా వయసుకు సరిపడిన పొడవు,పొడవు సరిపడిన బరువు లేకపోవడం వలన,తక్కువ బరువు, అతి తక్కువ బరువు ఉన్న పిల్లలపై కచ్చితంగా శ్రద్ధ వహించాలని, వారిని ఎదుగుదల పెంచే విధంగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రాయికల్,ఇటిక్యాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ బోనాల కవితల పోటీలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయమైన బోనాల ఉత్సావాల సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సావాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర స్థాయి బోనాల కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, మద్దెల సరోజన, లక్కారాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల విశిష్టతను తెలుపుతూ 25బి30 పంక్తుల కవితను క్రింది వాట్సప్ నం.కు జులై 5 వతేదిలోగా పంపవలసిందిగా తెలియజేసారు. అయిత అనిత 8985348424, లక్కరాజు శ్రీలక్ష్మి 9789728413.

## వృత్తిలో మహేందర్ రెడ్డి సేవలు మరువలేనివి

సూర్య పెగడపల్లి



వైద్య వృత్తిలో గంట్ల మహేందర్ రెడ్డి రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో పనిచేస్తున్న సిహెచ్ఓ గంట్ల మహేందర్ రెడ్డి సోమవారం పదవి విరమణ పొందారు. స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాస్, పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి, ఉద్యోగి చేసిన సేవలు స్థిర స్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 35 సంవత్సరాలు ఎన్నో సేవలు అందించారని, పదవీకాలంలో జవాబుదారీతనంతో పని చేసిన ప్రతి ఉద్యోగి సేవలు ఎల్లకాలం గుర్తుండిపోతాయన్నారు. పదవి విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆయురారోగ్యాలతో తమ శేషజీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం మండల వైద్యాధికారి నరేష్, తోటి వైద్య సిబ్బంది మహేందర్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది రమ, తిరుమని అనూష, శ్రీలత, జయశీల, జాల శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్టీసీ కండక్టర్ పదవి విరమణ కార్యక్రమం

సూర్య కోరుట్ల ప్రతినిధి



కోరుట్ల ఆర్టీసీ డిపోలో 32 సంవత్సరాల సుదీర్ఘకాలం సంస్థకు సేవలు అందించి ఈరోజుతో పదవీ విరమణ చేస్తున్న CITU-SWF కోరుట్ల డిపో కార్యదర్శి M.G. నర్సయ్య గారి పదవి విరమణ కార్యక్రమం డిపోలో ఘనంగా జరిగింది. దీనికి డిపో మేనేజర్, వివిధ స్థాయిల ఆర్టీసీ అధికారుల సహా CITU జగిత్యాల జిల్లా మాజీ కార్యదర్శి G. తిరుపతి నాయక్, SWF ఉమ్మడి జిల్లా కార్యదర్శి V. శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ములుగూరి. రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు విశ్వేశ్వర్, జగిత్యాల డిపో సెక్రటరీ V. ప్రసాద్, కోశాధికారి K.స్వామి హాజరైనారు.M.G. నర్సయ్య తన సుదీర్ఘ ఉద్యోగ అనుభవంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులు, పోరాట స్ఫూర్తితో కుటుంబాన్ని ఉద్యోగాన్ని సమన్వయం చేస్తూ పదవి విరమణ వరకు కూడా ఆరోగ్యంగా ఉండడాన్ని పలువురు కొనియాడారు. శేష జీవితాన్ని విశ్రాంతి కోసం కాకుండా ఓపిక ఉన్నంత వరకు హక్కుల కోసం పోరాటం చేస్తానని వారు సభాముఖంగా తెలియజేశారు.